THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

ఉత్తమశైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0 లు, ప్యాకింగ్ పోస్టేజి రూ 1-5-0.
ఆంధ్రగ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd No M, 5745 సంపుటం 38 సంచిక 76 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 17-6-1951 వెల 2 అణాలు.

కాంగ్రెస్‌కు ప్రతికూలపక్షంగా "కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ"

కొరియా యుద్ధ విరమణకు సమితి ద్వారా కొత్త ప్రతిపాదనలు

అమెరికా బ్రిటన్లకు అంగీకారం

సమితి కేంద్రకార్యాలయము, జూన్ 15: కొరియా యుద్ధ విరమణకుగాను ఐక్యరాజ్యసమితిచే కొత్త ప్రతిపాదనలు చేయించాలనే విషయంపై అమెరికా, బ్రిటన్ దేశాలకు అంగీకారం కుదిరినట్లు నేడిక్కడ తెలుస్తున్నది అయితే ఏసమయంలో అట్టి ప్రతిపాదనలు చేయాలనే విషయంపైమాత్రం ఆ ఉభయ దేశాలకు విభిన్నాభిప్రాయాలు ఉన్నవట

కొరియాయుద్ధ విరమణ విషయంలో అమెరికా, బ్రిటన్‌లకు తీవ్రమైన విభేదాలు ఏర్పడినట్లు వచ్చిన వార్తలను ఆ ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలవారు ఖండిస్తున్నారు

అమెరికా బైఖరి ఈక్రింది విధంగా వున్నదట "ప్రస్తుత సమయంలో యుద్ధ విరమణకు ప్రతిపాదనలు చేయడంవల్ల ప్రయోజనంలేదు వాటిని కమ్యూనిస్టు సైన్యం తప్పక నిరాకరించగలదు అంతే కాక, సమితి బలాలు త్వరలోనే కొరియాలో ఒక మహా విజయం సాధించే స్థితిలో ఉన్నవి అందువల్ల, శాంతిస్థాపనకు ప్రయత్నాలు ప్రారంభించే సమయము అప్పటివరకు వేచి ఉండడం ఉచితం"

ఇక బ్రిటన్ బైఖరి ఇలా ఉన్నది "యుద్ధ విరమణ జరిగే ఏ ప్రతిపాదనల పట్ల సైన్యకమ్యూనిస్టు సైన్యాలు సుముఖంగా ఉంటే అవకాశాలు లేవు అందువల్ల, ఏ లక్ష్యాల సాధనకు సమితిబలాలు కొరియాలో పోరాడుతున్నది వివరిస్తూ, తనవిషయంలో యూరోపు రాజ్యాలకు కలిగిన అనుమానాలను కూడా నివృత్తి చేసేనిమిత్తం ఒక ప్రకటన చేయడానికి ఇది తగిన అదను"

అట్టి ప్రకటన ఆయా ప్రజాస్వామ్య దేశాల ప్రజలలో కూడా విశ్వాసం పునరుద్ధరించగలదని బ్రిటన్ అభిప్రాయం

పాట్నాసభలో స్థాపన: ఆచార్య కృపలానీ ప్రారంభోపన్యాసం

ఎన్నికలపైకంటె నిర్మాణ కార్యక్రమంపై ఎక్కువగా కేంద్రీకరించాలని ఉద్బోధ

పాట్నా, జులై 16 పాట్నాలో జరుగుతున్న కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆ పార్టీనాయకుడు ఆచార్య కృపలానీ తాము కాంగ్రెస్‌నుండి ఎందుకు బయటకు వచ్చినది, ఏ లక్ష్యాలు ఆధారంగా తమపార్టీ నడిచేదీ, నేడు వివరించారు

రాజకీయలక్ష్యాల విషయంలో, విధానాల విషయంలో కాంగ్రెస్‌తో తమకు అంతగా పేచీలు లేకపోయినా వాటిని అమలుజరిపే విషయంలోనే ఈ భేదభావం వ్యక్తమవుతున్నదని ఆయన స్పష్టం చేశారు "ప్రస్తుతంవున్న ప్రభుత్వ యంత్రాంగంలో మాకు నమ్మకం లేదు. బ్లాక్ మార్కెట్టులో, అధికలాభాలను గడించడంలో మాకు నమ్మకంలేదు దేశంలో స్వదేశీ ఉద్యమాన్ని తిరిగి ప్రచారంచేస్తే, ఉత్పత్తి దానిఅంతట అది పెరుగుతుందని మా నమ్మకం. పరిశ్రమల కేంద్రీకరణం మీదకన్న వికేంద్రీకరణంమీద మాకు నమ్మకం ఎక్కువ" అని ఆయన కాంగ్రెస్ ఆలోచనలకు, తమఆలోచనలకు గల భేదాన్ని వివరిస్తూ అన్నారు

అదేకాక, ఏదేశంలో సైనా ప్రజాస్వామ్యం సుస్థిరంగా అమలు జరగాలి అంటే ఏకపక్ష ప్రభుత్వం తగదని ఇక్కడ చేరిన వారంతా భావిస్తున్నారని ఆచార్య కృపలానీ స్పష్టం చేసారు కాంగ్రెస్ సంస్థలో బహు

(2-వ పేజీ చూడుడు)

పంజాబు ముఖ్యమంత్రి రాజీనామా

త్వరలో గవర్నరు పరిపాలన ప్రారంభం

సిమ్లా, జూన్ 16 పంజాబు ముఖ్యమంత్రి డా॥ గోపీచందు భార్గవాగారు తమ పదవికి రాజీనామా నిచ్చుటకు నిశ్చయించిరి ఈ విషయమును కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి యగు మౌహనలాలు గొతిమగారికి తెలియజేసిరి తమ రాజీనామా కాగితమును పంజాబు గవర్నరైన చందూలాలు త్రివేదిగారికి నేడే సమర్పించెదనని చెప్పిరి భార్గవాగారు కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా యివ్వడమనే విషయముయితప్పక తిరస్కరించరు

పంజాబు ప్రభుత్వాధికారమును పంజాబు గవర్నరు వహించునని ప్రెసిడెంటు ఒక ప్రకటన త్వరలోనే చేయును

భార్గవాగారు రాజీనామా యిస్తారని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మౌహనలాలు గొతిమగారు నేడు ఢిల్లీలో పత్రికా ప్రతినిధులతో చెప్పిరి వారు రాజీనామా యిస్తామని నేడుదయము 9 గంటకు తనతో చెప్పినట్లుగా గొతిమగారు అన్నారు

న్యూఢిల్లీ, జూన్ 15: ఢిల్లీలో జరిగే మధ్యంతర మ్యునిసిపల్ ఎన్నికలలోను, సాధారణ ఎన్నికలలోను కూడా కమ్యూనిస్టు పార్టీ పోటీచేస్తుంది

'జులైనుంచి వస్త్ర కాటకం తొలగిపోతుంది'

రాష్ట్రాలకు 3 లక్షల బేళ్లగుడ్డ ఇచ్చామని మెహతాబ్ ప్రకటన

బొంబాయి, జూన్ 15 "గుడ్డల కొరత అనేది త్వరలోనే, మాతకాలం మాటగా మారిపోబోతున్నది వివిధ రాష్ట్రాలకూ 8 లక్షల బేళ్ళగుడ్డ సప్లయి చేయబడుతున్నది జులై మొదటి వారానికల్లా ప్రజలకు చవుకగా పరుకు లభించగలదు" అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి హరికృష్ణ మెహతాబ్ నేడిక్కడ చెల్లడించారు

ఆయన ఇంకా ఈకింది వివరాలను కూడా తెలియ చేశారు

"ప్రజలకు తమప్రతినిధుల ద్వారా పరుకు సక్రమంగా అందేట్లు చూడవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించాలు

జనవరినుంచి ఏప్రిల్ నెల వరకూ ప్రతి నెలా సగటున 1,00,598 బేళ్ల పరుకు రాష్ట్రాలకు సప్లయి చేయబడినది మే నెలలో 1,65,080 బేళ్ళు సప్లయి అయినవి జూన్‌లో 1,70,980 బేళ్లు సప్లయి అవుతవి

ధోవతులు, చీరెలు, మొదలైన అవసర వస్తువులను ఎక్కువగా ఉత్పత్తి చేసేట్లు మిల్లులను ప్రోత్సహించే నిమిత్తం వాటిమీద ఎక్కువలాభాలు అనుమతించబడినవి గుడ్డ పంపిణీ పద్ధతిలో కొన్నిలోపాలున్నట్లు పిర్యాదులువచ్చినవి రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు తమలోటాలను వెంటనే తీసుకునిపోవలెనని, తప్పిదే కలిసివర్యలు తీసుకోబడతవని హెచ్చరిక చేయబడినది ఇకపై జరిగిన లోపాలు మళ్ళీ జరగటానికి వీలులేకుండ పంపిణీ వ్యవస్థను పూర్తిగా సవరించాము

ఇటీవల గుడ్డలధరలను ప్రభుత్వం పెంచటంవల్ల మిల్లులకు అధికలాభాలు వస్తవని అనుకొనటం పొరబాటు దూది ధరలు, కార్మిక జీతాలు పెరగటంవల్ల ఈ ధరలు పెంచవలసి వచ్చినది ఈఆర్థిక పద్ధతిలో ధరలు తగ్గిపోయినందువల్ల జాబాకు రకంగుడ్డల ధరలు తగ్గిపోగలవని ఆశిస్తున్నాము పత్తి జాగ్యాం విషయమై కంట్రోళ్లను విధించటంలో ఉద్దేశం పొదుపుగల పత్తి పొదుపు ప్రోత్సహించి, తద్వారా జాబాకు రకంగుడ్డల ధరలను తగ్గించాలనే"

జాబాకు రకంగుడ్డల స్వేచ్ఛా వ్యాపార సౌకర్యం

బొంబాయి, జూన్ 15 మిల్లులు ఉత్పత్తి చేసే అతి జాబాకు రకం (సూపర్ ఫైన్) గుడ్డలో కొంత భాగాన్ని యథేచ్ఛగా ఇష్టం వచ్చినవారికి అమ్ముకునే స్వేచ్ఛా వ్యాపార సౌకర్యం ఉన్నదని జూన్ నెలలో ప్యాకింగ్ జరిగేసరుకు విషయంలో కుటుంబ దాని విషయమై ఉన్న నిబంధనలను మరి కొంత సడలించటానికి భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది

రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు తమ కోటాలను నిర్ణీతకాలంలో తీసుకొనకపోతే మిల్లులు ఆ విషయాన్ని పెస్ట్రైల్ కమిషనరుకు తెలుపవలసి ఉన్నది జూన్ నెలలో ప్యాక్ చేయబడిన అతి జాబాకు రకంగుడ్డను మాత్రం రాష్ట్ర ప్రతినిధులు తీసుకునని పక్షంలో మిల్లులు యథేచ్ఛగా అమ్ముకునే అవకాశం ఇవ్వబడుతుంది

జిన్నింగు ఫాక్టరీలు బొగ్గుకోటా

న్యూఢిల్లీ, జూన్ 15: వచ్చే నీజనుకు పత్తి జిన్నింగు, ప్రెస్సింగు ఫాక్టరీలకు బొగ్గును సరిగా సప్లయిచేసే నిమిత్తం, ఆ ఫాక్టరీలన్నీ తమ ఉత్పత్తి వివరాలు, తమ అవసరాలను, తమదగ్గర ఉన్న నిలవలను ఇండియన్ సెంట్రల్ కాటన్ కమిటీ (బొంబాయి) కి ఆగస్టు 15 లోగా తెలియచేయవలెనని భారతప్రభుత్వం ఉత్తరువు చేసినది.

బెంగాలు మిల్లు యజమానుల అసంతృప్తి

కలకత్తా, జూన్ 15 వచ్చేపంట పత్తిధరలను హెచ్చించి, దానికి తగినట్లుగా నూలు, గుడ్డల ధరలను పెంచలేదని విరసిస్తూ బెంగాల్ మిల్లు యజమానుల సంఘం భారత ప్రభుత్వం వాణిజ్యశాఖకు ఒక సందేశం పంపారు

వస్త్ర నిర్మాతల సంతృప్తి

భారతప్రభుత్వం 1951 జూలై డిసెంబర్ మధ్య దిగుమతులకు ఎక్కువ కోటాలు చేయటానికి చేసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తూ అఖిల భారత వస్త్రనిర్మాతల సంఘాధ్యక్షుడు చినుభాయ్ షూపారీ నేడు బొంబాయినుంచి ఒక ప్రకటన చేశారు ఈనిర్ణయాన్ని ఈనెలాది మొదట్లోనే చేసివుంటే ఎంతో ఉపయోగించి ఉండేదని ఆయన అన్నారు

పరిశ్రమలపై పన్ను

ప్లానింగ్ సబ్‌కమిటీ నిర్ణయం

మదరాసు, జూన్ 16: ప్లానింగు సబ్‌కమిటీ నేడు సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి శ్రీ టి యస్ కుమారస్వామిరాజా అధ్యక్షతన సమావేశమై పటీర పరిశ్రమలకు సహాయము చేయటకు భారీ పరిశ్రమలపై పన్ను వేయు విషయము దేశం యావత్తుకు సంబంధించింది కావున కేంద్ర ప్రభుత్వము పక్ష పరిశీలి చేయటకు తీర్మానించారు

నేటి సమావేశమునకు ఆహారమంత్రి పరిశ్రమల మంత్రి కెపలక్ మెంటు కార్యదర్శి హాజరయ్యారు.

కాయలీసీలలో రంగులు, లితోగ్రాఫ్ పరిశ్రమలను స్థాపించుటకు పత్రికలలో ప్రకటించి దరఖాస్తులను స్వీకరించుటకు నిశ్చయించారు

స్పిన్నింగు పరిశ్రమ అభివృద్ధి అవుతున్నందున మూడు నెలల్లోగా అర్హత ఇవ్వని యెడల 89 వేల కర్రల కోటాను రద్దు చేయటకు నిర్ణయించారు.

సేలం జిల్లాలో అల్యూమినియం ఫాక్టరీ స్థాపించుటకు, కాల్మియా సీమెంటు కంపెనీ వారి స్కీమును ఆమోదించారు ఈ స్కీమును ఇటాలియన్ కంపెనీ ఒకటి పరిశీలించారు. మొదట్లో 98 లక్షలు, దరిమిలా 128 లక్షలు ఖర్చు అంచనా వేశారు 1955 కల్లా ఉత్పత్తి ప్రారంభ మవుతుందని కూడ అంచనా వేశారు

సైకిల్ భాగములను తయారు చేయుటకు పాయసీర్ సైకిల్ ఫాక్టరీవారి దరఖాస్తును పరిశీలించి దిగుమతి లైసెన్సులు వగైరాలకు సహాయము చేయుటకు తీర్మానించారు

పంచదార ఫాక్టరీలను స్థాపించుటకు లోగడ ఇచ్చిన పర్మిట్లను రద్దుచేసి అర్హత హామీలు గల మరొక ఇద్దరికి అనుమతి ఇచ్చుటకు నిశ్చయించారు

పరదేశాంగమంత్రుల ప్రతినిధుల సమావేశం

పారిస్ సంప్రతింపులు విరమించాలని పశ్చిమరాజ్యాల సూచన

పారిస్, జూన్ 15 అజెండా గుర్తించిన చర్చను యింతటితో ఆపుచేసి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రులే ఇక స్వయంగా సమావేశం కావాలని పాశ్చాత్య రాజ్యాలు ఈ వేళ మళ్ళీ ప్రతిపాదన చేశాయి

విదేశాంగమంత్రుల ప్రతినిధులు పారిస్‌లో ఈ వేళ 71 వ పారి సమావేశమై ఇప్పుడు, బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికాదేశాల ప్రతినిధులు ఆండ్రీ గ్రోమీకోకు విభిన్న పూర్వకంగా ఈ కూటక అందదేశాల పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధుల లేఖలు మూడూ ఒకే సమయాలో వ్రాయబడివున్నవి లోగడ క్షీణించే అంశాలమీద అయితే అభిప్రాయైక్యత కుదిరిందో ఆ అంశాలే ప్రాతిపదికగా విదేశాంగమంత్రులు సమావేశం కావాలని వారు సూచించారు

ఇదివరకు మే 81 వ తేదీన పాశ్చాత్య రాజ్యాలవారు రష్యాకు తూరు చేశ్చేరు అజెండాలను సూచించి ఆ అజెండాలలో ఏకో ఒకటి ప్రాతిపదికగా అగ్రరాజ్య విదేశాంగమంత్రులు సమావేశం కావాలని ఇల్లాగే ఒకసారి ప్రతిపాదన చేయగా ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను కూడా అజెండాలోచేర్చాలనీ, లేకపోతే సమావేశం జరిపి ప్రయోజనం లేదనీ రష్యా జవాబిచ్చింది, రష్యా పెట్టిన ఈ షరతుకు పాశ్చాత్యరాజ్యాలు అంగీకరించలేదు నిన్నటి సమావేశంలో కూడా రష్యన్ ప్రతినిధి అట్లాంటిక్ ఒడంబడికను అజెండాలో చేర్చి తీరాలని పాదించారు అంటే ఇరుపక్షాలవారి వైఖరిలోను అప్పటికీ ఇప్పటికీ మార్పేమీ లేదట్టే కనపడుతుంది

సంప్రదింపులు ప్రారంభించేది లేదని పర్షియా ప్రతినిధులు నిన్న స్పష్టంచేశారు బ్రిటిష్ ప్రతినిధి వర్గాయకుడు జాన్ సన్ పర్షియా ప్రభుత్వ శ్రీముఖాన్ని నిన్న లండన్ అధికారులకు ప్రతిపాదించారు బ్రిటిష్ ప్రతినిధి వర్గం నేడు తమదేశపు రాయబారి షెపర్డ్‌తో చాలాసేపు సంప్రదింపులు జరిపారు

పర్షియా పరతులకు లండన్‌నుంచి అదివారం పొద్దుటికి జవాబు రాకపోవడమును అప్పుడు ఉభయ ప్రతినిధుల సమావేశంలో ఇతర అంశాలమీద చర్చ సాగించవలసినదని బ్రిటిషు ప్రతినిధులు కోరగలరు

సొమ్ము చెల్లించవలసినదన్న పరతును ప్రధాని మొసాదిక్ స్వయంగా ప్రతిపాదించారనీ, పర్షియా ప్రతినిధివర్గంమీద సంపూర్ణమయిన అధికారాన్ని వహించి నడిపిస్తున్నారనీ పర్షియన్ వర్గాలు తెలియచేశారు కొత్త పరతుమీద పర్షియన్ పత్రికలు విశేషంగా వ్యాఖ్యానించటం లేదు కాని, అధికారవర్గాలు మటుకు ఎంతో సంతృప్తిని ప్రకటిస్తున్నారు పరతులకు అంగీకరించటమో లేక కార్యాగారాలను బలాత్కారంగా నోల్చోవటమో తప్ప బ్రిటనుకు వేరుదారి లేదని వీరు భావిస్తున్నారు

బ్రిటన్ నిరాకరిస్తుందా?

ఆదివారం నాడు ఉభయ ప్రతినిధులు మళ్ళీ సమావేశమయినప్పుడు పర్షియా ప్రభుత్వ పరతులకు తాము అంగీకరించేది లేదని బ్రిటిష్ ప్రతినిధులు స్పష్టపరచగలరని ఒక అభిజ్ఞ వర్గం ద్వారా తెలియవస్తున్నట్లు లండన్‌నుంచి పి టి ఐ రాయిటర్ విశేషాలు తెలియచేస్తున్నాడు

పర్షియా పరతులు తమకు ఆశ్చర్యం కలిగించలేదు కాని సంప్రదింపులు విషమమార్గాన్ని పట్టాయని చెప్పక తప్పదని మాసెకంపెనీ టెహరాన్ ప్రతినిధి సెడాకా నిన్న రాత్రి విలేఖరులతో మాట్లాడుతూ అంగీకరించారు

ఉభయపక్షాలకూ సంబంధాలు ఇట్లా

(2 వ పేజీ చూడుడు)

పర్షియా నూనె సంప్రదింపులలో ప్రతిష్టంభన ఏర్పడే సూచన

సొమ్ము చెల్లించాలన్న పర్షియా కోరిక బ్రిటనుకు సమ్మతం కాదట. బ్రిటిష్ ప్రజల ఖాళీకి రహస్య సన్నాహాలు

టెహరాన్, జూన్ 15: మార్చి 20 వ తేదీనుంచీ జరిగిన నూనె అమ్మకాల సొమ్ములో ముప్పాతిక భాగాన్ని వెంటనే చెల్లించవలెనని పర్షియా ప్రభుత్వం పెట్టినమరుక ఎంతమాత్రమూ సమ్మతంగా లేదని బ్రిటిష్ అధికారవర్గాలు నేడిక్కడ సూచించారు.

అయితే పర్షియా ఆర్థికంగా చాలా దుస్థితిలో ఉన్నందువల్ల, కొన్ని లక్షలపౌన్లను చెల్లించటానికి బ్రిటిష్ ప్రతినిధివర్గం అంగీకరించవచ్చునని వారు చెపుతున్నారు అంగ్లో ఇరానియన్‌కంపెనీ పర్షియాకు చెల్లించవలసిన కాయల్టీలను నిలిపివేసి ఉన్నందువల్ల ఇప్పటికి 40 లక్షల పౌన్లు బాకీపడి ఉన్నది కాని పర్షియా ప్రభుత్వప్రతినిధులు అడేవిధంగా ఉండేపక్షంలో వారి మీద సంపూర్ణ నమ్మకానికి కదరటం అసంభవమని ఉన్నతి బ్రిటిష్‌వర్గాలు ఉద్ఘాటిస్తున్నారు

కంపెనీసొమ్ములు చెల్లించక కూ సంప్రదింపులు ప్రారంభించేది లేదని పర్షియా ప్రతినిధులు నిన్న స్పష్టంచేశారు బ్రిటిష్ ప్రతినిధి వర్గాయకుడు జాన్ సన్ పర్షియా ప్రభుత్వ శ్రీముఖాన్ని నిన్న లండన్ అధికారులకు ప్రతిపాదించారు బ్రిటిష్ ప్రతినిధి వర్గం నేడు తమదేశపు రాయబారి షెపర్డ్‌తో చాలాసేపు సంప్రదింపులు జరిపారు

పర్షియా పరతులకు లండన్‌నుంచి ఆదివారం పొద్దుటికి జవాబు రాకపోవడమును అప్పుడు ఉభయ ప్రతినిధుల సమావేశంలో ఇతర అంశాలమీద చర్చ సాగించవలసినదని బ్రిటిషు ప్రతినిధులు కోరగలరు

సొమ్ము చెల్లించవలసినదన్న పరతును ప్రధాని మొసాదిక్ స్వయంగా ప్రతిపాదించారనీ, పర్షియా ప్రతినిధివర్గంమీద సంపూర్ణమయిన అధికారాన్ని వహించి నడిపిస్తున్నారనీ పర్షియన్ వర్గాలు తెలియచేశారు కొత్త పరతుమీద పర్షియన్ పత్రికలు విశేషంగా వ్యాఖ్యానించటం లేదు కాని, అధికారవర్గాలు మటుకు ఎంతో సంతృప్తిని ప్రకటిస్తున్నారు పరతులకు అంగీకరించటమో లేక కార్యాగారాలను బలాత్కారంగా నోల్చోవటమో తప్ప బ్రిటనుకు వేరుదారి లేదని వీరు భావిస్తున్నారు

బ్రిటన్ నిరాకరిస్తుందా?

ఆదివారం నాడు ఉభయ ప్రతినిధులు మళ్ళీ సమావేశమయినప్పుడు పర్షియా ప్రభుత్వ పరతులకు తాము అంగీకరించేది లేదని బ్రిటిష్ ప్రతినిధులు స్పష్టపరచగలరని ఒక అభిజ్ఞ వర్గం ద్వారా తెలియవస్తున్నట్లు లండన్‌నుంచి పి టి ఐ రాయిటర్ విశేషాలు తెలియచేస్తున్నాడు

పర్షియా పరతులు తమకు ఆశ్చర్యం కలిగించలేదు కాని సంప్రదింపులు విషమమార్గాన్ని పట్టాయని చెప్పక తప్పదని మాసెకంపెనీ టెహరాన్ ప్రతినిధి సెడాకా నిన్న రాత్రి విలేఖరులతో మాట్లాడుతూ అంగీకరించారు

ఉభయపక్షాలకూ సంబంధాలు ఇట్లా

(2-వ పేజీ చూడుడు)



భారతదేశానికి ఆహార సప్లయి బిల్లుపై ప్రెసిడెంటు ట్రూమన్ సంతకము

భారతదేశానికి సహాయం చేయాలనే అమెరికా ప్రజల హృదయపూర్వక వాంఛకు చిహ్నమని ప్రకటన

వాషింగ్టన్, జూన్ 15: భారతదేశానికి 20 లక్షలటన్నుల ఆహారధాన్యాలను సరఫరాచేసే బిల్లుపై నేడు ప్రెసిడెంటు ట్రూమన్ సంతకంచేశారు ఈ బిల్లునుసరించి అమెరికాలో ఈ ధాన్యాన్ని కొనడానికి అమెరికా భారతదేశానికి 19 కోట్లడాలర్లు దీర్ఘకాలబుణంగా యిస్తుంది

శ్వేతభవనంలో ఈవాళ నిరాడంబరంగా జరిగిన ఒక ఉత్సవంలో ప్రెసిడెంటు ట్రూమన్ బిల్లుపై సంతకం చేశారు ఈ ఉత్సవంలో భారత రాయబారి శ్రీమతివిజయలక్ష్మీ పండిట్, భారత రాయబారవర్గ అధికారులు పాల్గొన్నారు

అమెరికా సుహృద్భావమునకు చిహ్నము

బిల్లుపై సంతకంచేస్తూ ప్రెసిడెంటు ట్రూమన్ ఇలా అన్నారు "కష్టకాలంలో భారత ప్రజలకు సహాయం చేయాలనే అమెరికన్ల వాంఛను, ఆప్రయత్నము, హృదయ పూర్వకము అయిన వాంఛను ఈబిల్లు ప్రతిబింబిస్తున్నది భారత దేశంలో యేర్పడిన అవాంతరస్థితిని యెదుర్కొనడానికి భారత దేశము యితర దేశాలలో కొంటున్న ధాన్యములో అమెరికా భారత దేశానికి సప్లయిచేస్తున్న ధాన్యము దాదాపు శ్రీ కంకులు మనం భారత దేశానికి రవాణాచేసే ధాన్యం ఆదేశమువందలి కోటానుకోట్ల పోదర మానవుల దుర్భర కష్టాలను తొలగిస్తుంది తనవద్దనున్న ద్రవ్యంతో ఎంతధాన్యం కొన వీలునో అంతధాన్యం భారతదేశం కొన్నది ఒక్క అమెరికా మాత్రమే భారత దేశానికి యిదివరకే 15 లక్షల టన్నుల ధాన్యాలు పంపుతుండెను దీనిలో విశేష భాగము తక్కువధరకు సరఫరా యగుచుండెను మొదట 2,50,000 టన్నుల చొప్పున ఈధాన్యం భారత దేశానికి యిం కా ధాన్యం కావలసివున్నది కాని ఈధాన్యానికి వారు ద్రవ్యం చెల్లించజాలరు కనుక యిప్పుడు నేను సంతకం చేస్తున్న బిల్లువారికి ప్రత్యేక పరతులపైన, సులభంగా తీర్చుకొనగల పరతులపైన ఋణం యిస్తున్నది అమెరికన్ ప్రజల హృదయపూర్వకమైన శుభాకాంక్షలను యింతమూలమున నేను భారత ప్రజలకు అందజేయ గోరుతున్నాను ప్రకృతి విధర్వంసములవల్ల యేర్పడిన సమస్యలను పరిష్కరించడంలో భారతప్రభుత్వముభారతీయ ప్రజలు ప్రదర్శిస్తున్న ధైర్య స్థయిర్యాలు ప్రశంసనీయములు

అమెరికాకు భారతదేశ కృతజ్ఞత

అధ్యక్షుని ప్రసంగానికి సమాధానం శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యిలా చెప్పెను

"అధ్యక్ష మహాశయా! ఈచట్టంపై మీ సంతకం జరగడం చాలా చరిత్రాత్మకమైన విషయము ఈ చట్టంవల్ల అమోఘమైన ఫలితాలు చేకూరుతవి ఈచట్టం భారతీయులకు కేవలం దేహధారణకు అవసరమైన ఆహారం మాత్రమే చేకూర్చునది కాదు అమెరికా

(2-వ పేజీ చూడుడు)

అఖిలభారతసంస్థ అంతర్భాగంగా హైదరాబాద్ కాంగ్రెస్ సంఘ పునర్నిర్మాణం

వికారాబాద్‌లో జరిగిన సర్వసభ్య సమావేశ నిర్ణయం

సికిందరాబాదు, జూను 16 అఖిల హైదరాబాదు కాంగ్రెసు సంఘ సమావేశం నిన్నరాత్రితో సమాప్తమయింది ఈ సంఘం భారతజాతీయ కాంగ్రెసుతో కలిసిపోవడానికి సమావేశంవారు ఏకగ్రీవంగా సమ్మతించారు

గోవిందరావు జాజూల్‌గారి అధ్యక్షతన 1987 లో స్థాపితమై, 15 ఏండ్లుగా సాగుతూ వచ్చిన ఈ సంస్థాన కాంగ్రెసు నేటితో ఈ విధంగా రద్దయిపోయింది దానిస్థానాన్ని హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు ఆక్రమించింది

ఈ సమావేశానికి సంస్థానం మలమూలల నుంచి దాదాపు 200 మంది సభ్యులు హాజరైనారు స్వామి రామానందతీర్థా, జి యస్ మేల్కోటేగార్లు ఇద్దరూ మాత్రం హాజరు కాలేదు వారు దానిలోటు వ్యక్తంగా కనిపించింది

ఎన్నికల సంఘానికి వ్యక్తులను నిర్ణయించే విషయమై అడ్‌హాక్ కమిటీవారు ఏకాభిప్రాయానికి రాలేక ఈ విషయాన్ని కాంగ్రెసు అధ్యక్షునికి వదలివేయగా ఈ అఖిల హైదరాబాదు కాంగ్రెసు సంఘంవారు మాత్రం ఎనిమిదిమంది సభ్యులతో ఒక ఎన్నికల సంఘాన్ని నియమిస్తూ తీర్మానంచేశారు

ఈ ఎనిమిది మంది విషయం ఇటీవల సంస్థాన కాంగ్రెసు నాయకులు ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుని దర్శించినప్పుడు సమ్మతించడం కూడా అయింది

దిగంబరరావు బిందూ, స్వామి రామానందతీర్థ, కొండా వెంకటరంగా రెడ్డి, శాబ్దర్ షేన్నా రెడ్డి, సుల్తప్పగోలూరు, సుకుందరావు పెడ్గోంకర్, అబుల్ హసన్ సయ్యదాలీ పండిట్ వకేంద్రజీగార్లు ఈ ఎన్నికల సంఘానికి సభ్యులుగా నియమింపబడినారు

సంస్థానకాంగ్రెసు అధ్యక్షులు బిందూగారు అస్వస్థులై యున్నందున రెవిన్యూ-విద్యామంత్రి బి రామకృష్ణరావుగారు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

తీర్మానానికి అనుకూలంగా 124 మంది, ప్రతికూలంగా 44 మంది వోటుచేశారు

అరవైఏడవల్ ఎన్నికలు సెప్టెంబరు 26-వ తేదీతో అఖిలభారత కాంగ్రెసువారి ప్రకటనలో పేర్కొనబడినట్లు జూలై 15-వ తేదీలోపల చేరవలెనని, సెప్టెంబరు 26-వ తేదీ నాడు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికా, హైదరాబాదు తరఫున ఎ. ఐ. సి. సి సభ్యులఎన్నికా జరుగవలెనని కూడా అంగీకరించబడింది

హైదరాబాదు ఆంధ్రకాంగ్రెస్ తీర్మానం

సికిందరాబాదు, జూన్ 15: హైదరాబాదు ఆంధ్రకాంగ్రెసు సంఘం అనుకొన్న ప్రకారంగా నిన్నరాత్రి వికారాబాదులో సమావేశ మయింది సంస్థానంలోని మూడు ప్రాంతీయ భాగాల మధ్యా సన్నిహిత సహకార సామరస్యాలు కల్పించే ఉద్దేశ్యంతో ఒక్క ఒక ప్రదేశ సంఘాన్ని నియమించడం కన్నా మూడు ప్రత్యేక ప్రదేశ సంఘాలు ఏర్పాటు చేయడం మంచిదని తీర్మానించింది

డిసెంబరు కొన్నికొన్ని వోట్ల పంటకోతకాలం కాబట్టి సమస్త జనానికి అనుకూలంగా ఉండేటట్లు జనరల్ ఎన్నికలను జనవరికి వాయిదా వేయవలెనని సభవారు ఇంకొక తీర్మానం చేశారు

కొరియాలో సమితి బలాల ముందంజ

టోకియో, జూన్ 16 సమితి బలాలు నేడుకూడా ఉత్తర కొరియాలో ముందుకు చొచ్చుకుని పోతున్నవి తిరోగమిస్తున్న కమ్యూనిస్టు సైన్యాలు నిలబడదానికి వ్యవధి లభించిన ప్రదేశాలలో సమితి బలాలను తీవ్రంగా ప్రతిఘటిస్తున్నవి

పశ్చిమరంగంలో చోర్వాన్ కు వాయవ్యంగా 1000 మంది కమ్యూనిస్టు సైనికులు ఉత్తరదిశగా తిరోగమిస్తున్నారు

కమ్యూనిస్టు తూర్పు, అగ్నేయ దిశలలో మాత్రం తీవ్రమైన పోరాటం తెలుపబడ్డ

పండిత నెహ్రూ ఖట్మాండుకు రాక

న్యూఢిల్లీ, జూన్ 16 భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం విమానంలో ఖట్మాండు చేరుకున్నట్లు ఇక్కడి సివిల్ ఏవియేషన్ అధికారులకు చేరిన వార్తల్లో తెలుస్తున్నది

పండిత నెహ్రూ ఈరోజు ఉదయం ఇక్కడినుండి భారత విమానములనికి చెందిన డకోటా విమానంలో ఖట్మాండుకు బయలుదేరారు ఆయనతో ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీసత్యనారాయణ సిన్హా, విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్ కుమార్ కూడా వెళ్ళారు.

అమ్మకము

నేషనల్ ట్రూడ్ ఆయిల్ యింజన్ 26, 27 బి.హెచ్.పి పోరిజాంటల్, డబుల్ సైలిండర్, 450 అండ్ 350 ఆర్.పి.యం. అమ్మబడును

వివరములకు:

మాడరన్ ఎలెక్ట్రిక్ కంపెనీ, 801, లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

క్రిస్మస్ రిసిన 16-వ వారము జనతా టాకీస్‌లో (పల్లవరం)

సంసారం

ప్రజల కోరికపుడున

రోజూ 3 ఆటలు మ 2, సా. 6, రా. 10 గం.

ఎస్. కె వి ఎస్, హైస్కూలు, వోలేరు (వయా) రేపల్లె.

లెఖలు—సైన్సు :—బి యి. డి లు (1) క్వాలిఫైడ్ హిందీపండితుడు (1) హైయ్యర్ గ్రేడు డ్రాయింగు, డ్రిల్లుమాస్టరు, డ్రాయింగు మాస్టరు (1) సెకండరీ గ్రేడుమాస్టరు కావలెను గ్రాడ్యుయేట్లు, రిటైర్డు ఉపాధ్యాయులు దరఖాస్తు పెట్టవచ్చును జీతములు, లోకల్ బోర్డుప్రకారము డి ఏ. గవర్నమెంటుజీతము. అర్హతనుబట్టి హెచ్చుజీతం నిర్ణయింపబడును జూన్ నెల 20వ తేదీలోగా కరస్పాండెంటు గారికి దరఖాస్తులు పెట్టుకొనవలెను.

(సం) వున్నవ చింపయ్య, కరస్పాండెంటు.

శ్రీ కోనసీమ కళాశాల

అమలాపురము

ఈ దిగువ నుదహరించిన ఉద్యోగములకు అర్హులగు వారినుండి దరఖాస్తులు కావలెను.

(అ) ప్రిన్సిపల్ :—జీతము నెలకు రు 300-25-450 లు

(ఆ) (1) లెక్చరర్లు :—(i) ఇంగ్లీషు, (ii) తెనుగు, (iii) హిస్టరీ, (iv) కామర్సు, (v) గణితము, (vi) ఫిజిక్సు, (vii) కెమిస్ట్రీలలో

(2) ట్యూటర్ :—ఇంగ్లీషులో.

(3) ఫిజికల్ డైరెక్టర్.

(4) పండితులు :—(i) సంస్కృతము, (ii) హిందీలలో

(ర) డెమాన్‌స్ట్రేటర్లు :—(i) ఫిజిక్సు, (ii) కెమిస్ట్రీలలో.

(ఇ) జీతభత్యములు, ఆంధ్రా యూనివర్సిటీ స్కేల్సు ప్రకారము

(ఈ) దరఖాస్తులు ది 25-6-1951 లోగా కార్యదర్శికి చేరవలెను దరఖాస్తుదార్లు తమ దరఖాస్తుకాపీ శాఖదానిని వారేలు నందరి ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారుగారికి అందజేయవలెను.

(ఉ) దరఖాస్తు చేయువారు అవసరమైనచో తమ స్వంతఖర్చులపై స్వయముగవచ్చి మాట్లాడుటకు పంపిన్దులై యుండవలెను.

షరా: పూర్వానుభవము గలవారికి హెచ్చు ప్రాముఖ్యత యివ్వబడును.

గుమ్మిడిదల రామచంద్రరావు, కార్యదర్శి.

శ్రీ కోనసీమ కళాశాల కమిటీ, పేరూరు, అమలాపురం తాలూకా, 11-6-1951

శ్రీ కోనసీమ కళాశాల

అమలాపురము

1. ది 21-6-1951 నుండియు విద్యార్థులను చేర్చుకొందురు.
2. కార్యదర్శికి వ్రాసినచో దరఖాస్తు ఫారములను పంపగలరు.
3. పాఠ్య విషయములు :

ఇంటర్మీడియేట్ (జూనియర్)

I భాగము : ఇంగ్లీషు.

II భాగము : తెలుగు లేక సంస్కృతము లేక హిందీ

III భాగము : (i) గణితము, ఫిజిక్సు, కెమిస్ట్రీ

(ii) బ్రిటిషుచరిత్ర, భారతచరిత్ర, కామర్సింగ్

(iii) బ్రిటిషుచరిత్ర, భారతచరిత్ర, తెలుగు లేక సంస్కృతము లేక హిందీ

(iv) కామర్సు, అకౌంటెన్సీ, కామర్సింగ్.

(v) గణితము, అకౌంటెన్సీ, కామర్సింగ్

(vi) భారతచరిత్ర, ప్రపంచచరిత్ర, సివిక్సు

(vii) భారతచరిత్ర, చరిత్ర, ఉన్నతభూగోళము.

4. M. P. C. కాళలో 83 స్థానములు మాత్రమే యున్నవి కలయు వారు వెంటనే దరఖాస్తులు పంపవలెను

గుమ్మిడిదల రామచంద్రరావు, కార్యదర్శి

శ్రీ కోనసీమ కళాశాల సంఘము, పేరూరు, (వయా) అమలాపురం, 11-6-1951

పెట్టర్ సర్విసింగ్

* అన్ని స్పేరు సామాన్లు
* నాబిట్స్, ఎలిమెంట్లు ఫ్యూయల్ పంపులు
* ఇంజన్ రిపేర్లు

పోపూరి సన్స్, పోస్టుబాక్సు 83, కాస్వెంటువీధి, విజయవాడ.

గంటల పంచాంగం

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ త్రయోదశి
1951 సం॥ జూన్ 17 ఆదివారం

ఆ॥ త్రయోదశి రా॥ 1-47 దిన శూ॥ 5-18 వర్జ్యం రా॥ 8-50 ల 10-15 వ

శు॥ చతుర్దశి జూన్ 18 సోమవారం

సో॥ చతుర్దశి రా॥ 10-1 అనూ ప 2-29 వర్జ్యం సా॥ 7-22 ల 8-45 వ

ఆంధ్రపత్రిక

ఒక లేఖని యొసరించిన వరవడి, ఉత్కృష్టమగు తన మనంబుతో కరగి తా కొంటుకు వడిపేడుకొనికి కలాలుపమను వరమదర్శకపరమాంశ కెల్లన్ (మహాభారతము)

ఖర సం॥ జ్యేష్ఠ శు॥ త్రయోదశి

ఆదివారం

కృపలానీగారి పక్షము

"దేశ వ్యవహారములపై ఏకపక్షాధిపత్యము నియంతృత్వమునకు దారితీయును పార్లమెంటరీ డెమాక్రసీ జయప్రదము కావలెనన్న నుసంఘటిత ప్రభుత్వ ప్రతిపక్షపక్షము కొకటి అవసరము నేడు అట్టి ప్రతిపక్షపక్షముగ వ్యవహరింపగల పక్షము లేదు. ఆ లోపమును తీర్చుటకు కాంగ్రెస్ ఆశయాదర్శములందు విశ్వాసముండి కాంగ్రెస్, కాంగ్రెస్ ప్రభుత్వముల విధానములతో నేకీభవించజాలని వారినందరిని చేర్చి రైతు, కూలీ ప్రజాపక్షమును ఏర్పాటుచేయ పూనుకొనుచున్నాము"అని 'పాట్నా మహాసభ'ను ప్రారంభించుచు ఆచార్య కృపలానీ గారు ప్రకటించిరి

కుల, మత, వర్గ విరహిత ప్రజాస్వామిక భారతదేశమును స్థాపించుట తమపక్ష లక్ష్యమని మహాసభ విషయనిర్ణయ సంఘమువారు ప్రకటించిరి ఆర్థిక, రాజకీయ వికేంద్రీకరణయందు తమకు విశ్వాసము గలదని, ప్రభుత్వమె ప్రతి పరిశ్రమకు పెట్టుబడిదారుగ ప్రత్యక్షమైన ప్రజాస్వామ్యము వర్ధిల్లజాలదని వీరు స్పష్టముచేసిరి

ఆచార్య కృపలానీగారి ప్రారంభోపన్యాసమును గాని, విషయ నిర్ణయసభ తీర్మానములుగాని ఈ కొత్తరాజకీయ పక్ష కార్యవిధానమును తెలుపుటలేదు ఆదర్శములు, లక్ష్యములకు సంబంధించినంత వరకు కాంగ్రెస్‌కు, తమ రైతుకూలీప్రజాపక్షమునకు వ్యత్యాసములేదని కృపలానీ గారే ప్రకటించిరి. పాట్నా మహాసభను ప్రారంభించుచు వీరు చేసిన దీర్ఘప్రసంగము క్రొత్తవిషయములను వెల్లడించలేదు. ఇటీవల పార్లమెంటు సమావేశము లందు ప్రభుత్వ విధానములను విమర్శించుచు చేసిన ప్రసంగములను, కాంగ్రెస్ వ్యవహారములపై అధ్యక్షుడు టాండన్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరములను సంగ్రహపరచి కృపలానీ గారి ప్రారంభోప న్యాసమును తయారు చేసినట్లు కన్పించును కనుకనె వారు తమ 'పార్టీ' ముందు కార్యక్రమమును వివరింపలేక పోయిరి.

పార్టీ కేంద్రకమిటీని ఏర్పరచుచు అందు ఇప్పటికిని కాంగ్రెస్ సభ్యుడుగనేయున్న రఫీఅహమ్మద్ కిద్వాయ్ గారిని చేర్చిరి. తమ పార్టీలో సభ్యులుగ నున్నవారు ఏ ఇతర రాజకీయ పక్షమునందును సభ్యులుగ నుండరాదను నియంధన విధించి ప్రారంభములోనె అందుకు భిన్నముగ కృపలానీగారు ప్రవర్తించిరి. కిద్వాయ్ గారు బెంగుళూరులో సమావేశము కానున్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కాంగ్రెసును సంస్కరించుటకు చేయు ప్రయత్నములు ఎంతవరకు ఫలించునో మాచిన మిదట కాంగ్రెసునుండి రాజీనామానిచ్చు విషయమును నిర్ధారణ చేసుకొనుచుని తెలిపిరి.

రాబోవు ఎన్నికల విషయమున పాట్నా సభ జాతీయ నిర్ణయమునకు రాలేకుండిరి. ఎన్నికలలోపాల్గొనుట అవసరము అయినను ఎన్నికలే ప్రధానము గాదని కృపలానీగారు అభిప్రాయపడిరి. కాని పాట్నాలో సమావేశమైన ఇతర నాయకులలో ఎందరు వీరి అభిప్రాయముతో ఏకీభవించుచో తెలియదు కాంగ్రెస్ నుండి ఇందరు రాజీనామానిచ్చుటకు కారణము ఒకటిగాదు ముఖ్యముగ ఆంధ్రనాయకులు తిరిగి రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వమును పొంద గలిగిన కాంగ్రెసునుండి వైదొలగుట గాని, కృపలానీగారితో చేరిపోవుట గాని జరిగియుండెడిదిగాదు అప్పుడు కృపలానీగారి విమర్శకు వీరును గురియై యుందురు. భిన్నఅపేక్షలు, ఆశయములుగల నాయకులతో యేర్పడుచున్న ఈ పక్షము కృపలానీ గారి ఆశయసిద్ధికి ఎంతవరకు తోడ్పడునో చూడవలసి యున్నది

ఇండియా-బ్రిటన్ వాణిజ్యము

లండన్, జూన్ 14 బ్రిటిష్ నివాసులు, రగ్గులు ఇండియా పాకిస్థానీలలో 100845 పంతులు దిగుమతి పన్నులు చెల్లిస్తూ వుండిగా ఆ దేశములలోనివారిలు, రగ్గులపన్ను లేకుండా బ్రిటనులోనికి రుందుకు కానిస్తున్నారని కామన్సు సభలో ఒక సభ్యుడు ప్రశ్నించాడు ఈ ప్రశ్నకు బోర్డు ఆఫ్ ట్రేడ్ అధ్యక్షుడు సమాధానమిస్తూ ఆట్టావా ఒప్పందం ప్రకారం కామన్‌వెల్త్ దేశాలలో తయారైన నివాసీలు బ్రిటన్‌లోనికి పన్ను లేకుండా ప్రవేశించ వీలవుతుందన్నారు. ఈ ఒప్పందంలోని యోర్పాట్లు పరస్పరలాభం కలుగజేసేవని ఆయన అన్నారు. బ్రిటిష్ నివాసీలను, రగ్గులను పన్నులు లేకుండా రానిచ్చే బాధ్యత ఇండియా పాకిస్థానులకు లేకపోయినా బ్రిటిష్ పరుకులకు ఆదేశాలలో అభిమానం చూపబడుతున్నదని, ఇది బ్రిటనకు లాభదాయకమని ఆయన అన్నారు. నివాసీల విషయం ఆలోచించినా ఇతర దేశాల నివాసీలు, రగ్గులపై విధించే పన్నుల కంటె బ్రిటిష్ నివాసీలు, రగ్గులపై విధించే పన్ను 100కి 12½ పంతులు తక్కువని ఆయన అన్నారు ప్రతివస్తువు విషయంలోను ఉభయులు ఒకే విధమైన పద్ధతి అవలంబించేప్పుడు చేసికోడం సాధ్యం కాదన్నారు

ఉన్ని జనపనారలపై భారతదేశం భారమైన ఎగుమతి పన్నులు విధించడం వల్ల బ్రిటిష్ నివాసీ పరిశ్రమకు యెంత నష్టం కలుగుతున్నదో ప్రభుత్వానికి తెలియునా అని ఒక సభ్యుడు ప్రశ్నించారు ఈ ప్రశ్నకు బోర్డుఆఫ్ ట్రేడ్ అధ్యక్షులు సమాధానం చెప్పుతూ భారత ప్రభుత్వం అనేక వస్తువులపై ఎగుమతి పన్నులు విధించిన విషయం తమకు తెలియనదని, ఈ పన్నులు బ్రిటన్ యెడల విరుద్ధంగా చూపేవి కావని ఎగుమతులన్నిటికీ వర్తిస్తవని ఆయన అన్నారు భారమైన ఈ పన్నులను తగ్గించాల్సిందని బ్రిటిష్ ప్రభుత్వం కోరినప్పటికీ భారత ప్రభుత్వం తగ్గింద లేదన్నారు

తూ. యూరప్ దేశాల్లో వార్తాప్రచార అవరోధాలు

లండన్, జూన్ 14 బిరెస్‌కర్టెన్ దేశాలు వార్తా ప్రచార స్వాతంత్ర్యాన్ని అరికట్టటమేగాక, ఆ వార్తలను అపార్థాల పాలయ్యేటట్లు గూడా చేస్తున్నవని బ్రిటిష్ విదేశాంగ మంత్రి హెర్బర్ట్ మారిసన్ ఆక్షేపించారు

ప్రపంచ పరిస్థితులు విషమరూపం దాల్చడానికి విదేశీయ భావాంతరమైన విదేశాంగ విధానం ఒక్కటే గాక, యథార్థ సమాచార ప్రచార సౌకర్యాలు లేకుండా చేయడం గూడా ఒక కారణమేనని మారిసన్ ఈ సందర్భంలో ఉద్ఘాటించారు. ఈ అవరోధాలను ఛేదించడంలో రష్యా గనుక ఇతర స్వతంత్ర రాజ్యాలకు తోడుగా నిల్చిన పక్షంలో, ఆ దేశం ప్రపంచ శాంతికి ఎంతో సేవ చేసినదిగా గలదని ఆయన అన్నారు

పారిస్‌లో జరుగుచున్న అగ్రరాజ్య విదేశాంగమంత్రుల డిప్యూటీల సమావేశంలో పశ్చిమరాజ్యాలవారు అందజేసిన నోట్లలో ఒక్కటిగూడా రష్యా పత్రికలలో ప్రకటింపబడలేదని మారిసన్ ఈ సందర్భంలో చెప్పి చేశారు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక (ప్రావ్దా, పన్నుగాని, ప్రధాని అట్లీనిగాని కలసుకొని మాట్లాడి, ఆ మాట్లాడినవానిని యథాతథంగా ప్రకటించగలదా అని అయన ఒక సవాలుగూడా విసిరారు. సోవియట్ జర్నలిస్టు అధికారులు ఎట్టి వార్తలను పంపనంటే అట్టి వార్తలను పంపాలి. లేదా అతని కొంపు మునిగిపోతుంది అని మారిసన్ అన్నారు.

ద్రవ్యోల్బణం అమెరికాకు ఉపద్రవం

వాషింగ్టన్, జూన్ 14: ద్రవ్యోల్బణం అమెరికా ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసి యెడల ఒక్కతుపాకీ యైనా కాల్చకుండా రష్యా జయిస్తుందని, యూనిట్ ప్రపంచాన్ని నియంత్రిత్వం చైపుకు తిప్పకుంటుందని ప్రెసిడెంటు ట్రూమన్ ఈవేళ రేడియో ఉపన్యాసం చేస్తూ చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని నిరోధించడానికి కఠిన తమమైన కంట్రోళ్లను విధించే శాసనం చెయ్యాల్సిందని, ఈ సెలాఖరులో అంతమయ్యే శాసనాన్ని పొడిగించాల్సిందని ప్రెసిడెంటు ట్రూమన్ కాంగ్రెస్‌ను కోరాడు దేశ ఆర్థిక వ్యవస్థ పతనతీవ్రతను కంట్రోలు చేసి రక్షణ ఉత్పత్తి శక్తిని పొడిగించాలని అయన కోరాడు.

కాంగ్రెస్ ప్రతికూల పక్ష స్థాపన

(1 వ పేజీ తరువాయి)

విధ భావాలు కలవారు వున్నారని, వారంతా ఇప్పుడు అధికార వ్యామోహంలో పడిపోట్టుకు పోతున్న కారణం చేత, దేశ సేవా నిరతి గల్గిన పక్షం ఒకటి దేశానికి అవసరమని ఆయన అన్నారు ప్రైగా ఈ సమయంలో ఎవరు మొదలకుండా వూరుకొని, కాంగ్రెస్ ను దాన్ని ఇష్టం వచ్చినట్లు పోనిచ్చినట్లయితే దేశానికి తీరని అపచారం చేసినవారే అవుతారు. ఏక పక్ష పరిపాలన అన్నది ప్రజా స్వామ్యానికి ఎంత మాత్రం తగింది కాదు అని ఆచార్య కృపాలానీ వివరించారు.

అయితే, మేమీ ప్రతిపక్షాన్ని ఇప్పుడు స్థాపిస్తున్నా, కాంగ్రెస్ పట్ల సౌహార్ద భావాన్ని విడిచి మాత్రం ఈ పక్షం పని చేయదు గాంధీజీ నాయకత్వంలో తాము అవలంబించిన విధానాలను అమలు జరపడానికి కాంగ్రెస్ పూనుకొన్న పక్షంలో, మేము గూడా దానితో సహకరించి పని చేస్తాం. కాంగ్రెస్ అంటే మాకు విరోధం గాని, జాతుల్లో భావంగాని ఏమీలేదు ఇద్దరు అన్న దమ్ములకు పరిపడక పోతే, వాళ్లు పంచుకొని, సహకార భావంతో పని చేసుకు పోవడం వంటి వ్యవహారం ఇదంతానని ఆచార్య కృపాలానీ వివరించారు

ఇక ఈ పార్టీ కర్తవ్యం ఏమిటో వివరిస్తూ, ఆచార్య కృపాలానీ తేలా అన్నారు ఒక కొత్త రాజకీయ పక్షానికి నామకరూపాలు కల్పించడానికి మనం ఇక్కడ సమావేశమైనాం ఆ కారణంగా ఈ పార్టీ కర్తవ్యం ఏమిటో ముందు తెల్పుకోవలసివుంది కాంగ్రెస్‌లో వుండగా మనకు అధికారం ప్రభుత్వంలో గాని, వ్యవస్థలోగాని లభించదని కారణంగా దాన్ని వదిలి బయట పన్నున్నామను భావం దేశంలో ప్రబలింది అందుచేత గూడా ఆ కర్తవ్యం ఏమిటో మనం విస్పష్టంగా తెల్పుకోవాలి దేశంలో ప్రజలందరు, న్యాయ సూత్రాలమీద సమాన స్వాతంత్ర్యాలమీద ఆధారపడిన సమాజ ధర్మంలో నిర్భీకంగా బ్రతక కల్గాలని మనం ఆశిస్తున్నాం. తిండికోసం, రాజకీయము, ఆర్థికమూ అయిన దోపిడీ పద్ధతికి గురికాకుండా స్వతంత్రంగా ఈ ప్రజ జీవించాలని మనం ఆశిస్తున్నాం ఈ ఆశయాన్ని సాధించడమే మన కర్తవ్యం

ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి స్వార్థరహితమైన సేవా ధర్మం ఒక్కటే మార్గం ఈ మార్గాన్ని అవలంబించాలంటే ముందు మనం ఆంతరంగికములైన, నిస్పృహ, సంకుచితదృష్టి, ఉదాసీన భావము, అధికార వ్యామోహము మొదలైన శత్రువులను జయించాలి బహిః శత్రువులను జయించడంకన్నా, ఈ అంతశ్శత్రువులను జయించడం కష్టం

వచ్చే ఎన్నికలను దృష్టిలో వుంచుకునే మనం ఈ కొత్త పార్టీని నెలకొల్పుకుంటున్నామన్న అపప్రథ ఒకటి బయలుదేరింది ప్రజాస్వామ్యంలో ఎన్నికలకువున్న ప్రాముఖ్యాన్ని నేను కాదనను గాని, అవే మనకు ప్రాథమిక విషయాలని భావించడం తగదు రాజకీయరంగంలో దిగిన అందరికి ఎన్నికలు చాలా ముఖ్యమైనవే అయినా, వాటిల్లో గెలుపొందడానికి మార్గాలు అన్నీ ఒక్కటి కావు అధికారంలో వుండి ఓట్లు సంపాయించి, ఎన్నికలలో నెగ్గడంకంటే, ప్రజలకు సేవజేసి, ఆ సేవద్వారా వారి ఆదరాభిమానాలను చూరగొని, ఓట్లు సంపాయించడం మంచిది. అందువల్ల నా నాయకత్వాన్ని అంగీకరిస్తున్న వారికి, ఈ ఎన్నికలు అంతి ప్రధానమైనవిగా భుంజేందుకు వీలు లేదు మన శక్తి సామర్థ్యాలలో అత్యల్ప భాగం మాత్రం ఇందునిమిత్తం వినియోగం కావాలి. తిక్కదనంతా దేశంలో వ్యాప్తిచెందుతున్న నిస్పృహను, అలవోనితనాన్ని రూపుమాపడానికి, ప్రజలలో ఒక కొత్త ఉత్సాహ భావాన్ని, ఒక కొత్త ఆశను, ఒక కొత్త విశ్వాసాన్ని కలిగించడానికి వినియోగింపబడాలి.

స్వతంత్రం అంటూ వచ్చిన తర్వాత కాంగ్రెసు తనవిధంగా వ్యవహరించ దగలదని మన మంతా ఆశించాము కాని, ఆ ఆశలన్నీ నిరాశలైనాయి. దేశంలో ప్రజలకు తిండి లేదు. గుడ్డలేదు. నివసించడానికి ఇల్లులేదు ధరల మంట చూడ్డానికి అని ఆకాశాన్ని అందుకుంటున్నాయి ప్రభుత్వంలో లంచగొండితనం పెరిగిపోయింది ప్రజలు ఇవ్వకపోతే వాళ్లకు తాలంచాలు పుచ్చుకోగలరన్న వాదం ఒకటి వినిపిస్తున్నది. దానికి అర్థంలేదు. ఏ పని జరగాలన్నా లంచం ఇవ్వవలసి వస్తున్నప్పుడు, పరిస్థితులు ఇంతకన్నా ఎట్లా బాగుపడతాయి? ఇదంతా యిట్లా వున్నప్పుడు పరిశ్రమ ఉత్పత్తి ఏమన్నా పెరిగిందా అంటే లేదు. ఆహార ధాన్యాల పంట అభివృద్ధి అయిందా అంటే లేదు రైతుకు పరియైన ధరలు గిట్టుతున్నాయా అంటే లేదు దీనికంతకు కారణం మనం ప్రభుత్వతత్వాన్ని మార్చలేక పోవడమేనని అనాలి. బ్రిటిష్‌వారు ఏవిధంగా పాలించారో, ఆ విధంగా పాలిస్తూవుండటమే దీనికంతా కారణం అని అనవలసివస్తున్నది ప్రభుత్వంలో వున్న దేశభక్తులు గాని, కాంగ్రెసుకు నాయకత్వం వహిస్తున్నవారు గాని, ప్రజలకు భవిష్యత్తులో విశ్వాసాన్ని బ్రిటనును కల్పించ లేకపోయారు. దేశంలో నిస్పృహ పెరిగిపోయింది అందుచేతనే దేశానికిఒక కొత్తపక్షం, ఒక కొత్తతత్వం, అవసరం అయినాయి

అధికార స్వాతంత్ర్యాన్ని సంపాదించడంతో కాంగ్రెసు యొక్క ప్రాముఖ్యం, దేశంలో ఒకేఒక మహాద్యవస్థ యొక్క అవసరం తీరిపోయినాయి అందువల్ల ఎవరి ఆశయాలను బట్టి వారు దేశంలోనం పని చేయగల నిమిత్తం విడిపోవలసిన అగత్యం గూడా ఏర్పడింది అట్లా విడిపోవడం దేశానికి గూడా మంచిది మితవాదులైన వాళ్లనుండి అతివాదులైనవారు వేరుపడి, పార్లమెంటరీ పద్ధతులలో పని చేయడానికి పడుముకట్టు కోవడం ఎవరి ఆశయాలను, లక్ష్యాలను, కార్యక్రమాలను వారు ప్రకటించడం మూలంగా, ప్రజలకు ఏది ఏమిటో తెలిసికొని వ్యవహరించుకోగల సౌకర్యం ఏర్పడుతుంది ప్రస్తుతం ఏర్పడివున్న స్థితిగతులు వచ్చక ఇక ఇంతకన్నా వేరే మార్గంలేదు కాబట్టి ఏమి చేయాలో తోచక ప్రజలు సతమతం అవడం కన్నా, మరోపార్టీ అండను అంటూ చేరడం కృపలానీగారు కర్షక ప్రజాసమజ్దూర్ పార్టీ యొక్క నిర్వాహక వర్గములో నిర్వాయి గారి కొక పక్షపాతిగా నియమించిరి ఈ విషయమై కిద్వాయిగారు యిలా అన్నారు.

కర్షక ప్రజాసమజ్దూర్ పార్టీయొక్క కేంద్ర నిర్వాహక వర్గములో నన్నొక పక్షపాతిగా కృపలానీగారునియమించారు. అందుకుఆయన బాధ్యుడుగాని నేనుకాదు నేను కాంగ్రెసు సభ్యత్వానికి యింకా రాజీనామా యివ్వలేదు కాంగ్రెసుపంథ పరిగ్గా వ్యవహరించడంలేదు. కాంగ్రెసుయొక్క వ్యవహార పద్ధతులను సంస్కరించు విషయమై ఆలోచించుటకు బెంగుళూరులో అఖిలభారత కాంగ్రెసుకమిటీ సమావేశం కానున్నది

ఆ సమావేశంవల్ల కాంగ్రెసులో కొన్ని మంచిమార్పులు కలుగవచ్చు. కాంగ్రెసును సంస్కరించడానికి ప్రధానమంత్రి నెహ్రూ చేసే ప్రయత్నాలు ఫలించినట్లయితే నేను నా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యివ్వను పరిగణా, ఇప్పుడు రాజీనామా లిచ్చిన నా మిత్రులుకూడా చాలామంది తిరిగి కాంగ్రెసులో చేరడానికి అంగీకరిస్తారు బెంగుళూరు సమావేశంవల్ల విశేష పర్యవసానఫలితం ఏమీ ఉండదనే నమ్మకంతో నేను నా కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యివ్వనని అభిప్రాయంతో కొత్త పార్టీ కేంద్రమండలియందు నన్నొక పక్షపాతిగా కృపలానీగారు నియమించిరి అట్టి కేంద్రమండలి సభ్యత్వమును స్వీకరించడానికి నాకు ఆక్షేపణ ఉండజాలదు.

ఆహార బిల్లుపై సంతకం

(1 వ పేజీ తరువాయి)

భారతప్రజలమిత్రత్వము సుదృఢపరుచుటకు ఈ చట్టం సాధనభూతంగా వుండగలదు భారతదేశ ఆహారపరిస్థితులను చక్కబరుచుటకు సాధనభూతంగా నుండగల సహాయమును అమెరికా ప్రజలు, అమెరికా ప్రభుత్వము ఉదారభావముతో చేసినందుకు భారతి ప్రధాని, భారతప్రభుత్వ ఆహారశాఖమంత్రి యిదివరకే తమ కృతజ్ఞతను వెల్లడించి యున్నారు. ఇప్పుడు నేను ఈ దేశమునందలి అనధికారసంస్థ లన్నిటికి నా రాయబారవర్గ పక్షమున కృతజ్ఞత తెలుపగోరుచున్నాను భారతదేశం నిమిత్తం ధాన్యము, ద్రవ్యము వసూలు చేయుటలోను, తాము వసూలుచేసిన ధాన్యమును, ద్రవ్యమును భారతదేశం పంపు యేర్పాట్లు చేయడంలోను పిరందరు నిరంతరంగా కృషి చేశారు ఈ ఉత్సవంలో పాల్గొనేభాగ్యం కలిగించినందుకు నేను కృతజ్ఞత వెల్లడించగోరుతున్నాను."

ఋణ పత్రంపై సంతకాలు

న్యూయార్కు, జూన్ 15: భారతదేశానికి 19 కోట్ల డాలర్ల ఋణం యిచ్చే ఒప్పందంపై కూడా సంతకాలు జరిగినవి. భారత ప్రభుత్వం తరపున శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ఎనుమతీ, దినుమతీ, బ్యాంకు తరపున గాట్సన్ ఒప్పందంపై నేడే సంతకాలు చేశారు

హైదరాబాద్ సంప్రతింపుల్లో ప్రతిష్టంభన

(1-వ పేజీ తరువాయి)

సున్నితంగా ఉన్న సమయంలోనే, బ్రిటిష్ వ్యతిరేకి, మతివర్గ నాయకుడూ అయిన కచానీ నేడు రాజధానిలో ఒక పెద్ద ప్రదర్శనాన్ని ఏర్పాటుచేస్తున్నారు పర్టీయా సూచి సంపదలను రక్షించటంలో నిర్దిష్టపడటానికి, అవసరమైతే ప్రాణాలనుకూడా అర్పించటానికి ప్రజలందరినీ సన్నద్ధులు గా చేయటానికే ఈ ప్రదర్శనమని ఆయన విల్లడించారు. ఈ ప్రదర్శనాన్ని అనేక జాతీయ, మతివర్గాలు, నేషనల్ ఫ్రంట్‌పార్టీ, ఇతర పార్టీ, ఇరానియన్ వర్కర్స్ పార్టీ మొదలైన వన్నీ బలపరుస్తున్నవి.

బ్రిటిష్ ప్రజల భాళీకి రహస్యపథకం

అబదాన్, జూన్ 15: అబదాన్‌నుంచీ, తదితర నూనెగల ప్రాంతాలనుంచీ బ్రిటిష్ ఉద్యోగులనూ, వారి కుటుంబాలనూ యావన్మందినీ ఖాళీచేయటానికి ఒక రహస్య పథకం సిద్ధంగా ఉన్నదని ఇక్కడ ఒక అధికారవర్గం వెల్లడించినది ఒక సంకేతపదం ప్రసారంచేసిన పది నిమిషాల్లో బ్రిటిష్ ప్రజలంతా వివిధ మార్గాలలోనూ పర్షియా నుండి వెళ్ళే ఏర్పాట్లు జరిగినవనీ, కర్మాగారాలకు నుడినూనె సప్లయి చేయడానికి పర్షియన్‌లు నిరాకరించినప్పుడు వెళ్లిపోవటం జరుగుతుందనీ అవర్గం తెలియజేస్తున్నది

బ్రిటిష్ ఉద్యోగులు వెళ్లిపోయేటప్పుడు, శత్రీతులయిన పర్షియన్ పనివాళ్లు మళ్లీ కర్మాగారాన్ని నడపాలని ప్రయత్నిస్తే ప్రమాదం కాకుండా చేసే జాగ్రత్తకూడా తీసుకుంటారట బ్రిటిష్ నిపుణులు లేనిదే కర్మాగారాలు పనిచేయవని వారు నమ్ముతున్నారట.

బొంబాయి వెండి బంగారు మార్కెట్

బొంబాయి, జూన్ 16: నేటి మధ్యాహ్నం 2 గంటలకు బొంబాయి వెండి బంగారు మార్కెట్ ధరలు: వెండి (100 తు) రు 206-1-0; బంగారం (తు 1 కి) రు 117-2-0; పుత్తడి 1 కి రు 79-14-0.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 16.

బంగారు-వెండి నేడు మధ్యాహ్నం 1 గంటకు మదరాసు 1-కి ఎక్కువకొన్నవి అమ్మబడ్డవి: తు 80 8 0 పెద్ద బంగారు తులం 118 0 0 చిన్న బంగారు 116 0 0 వెండి తులం 100 8 (కిలో) 207 8 0 వెండి తులం 1 8 2 2 0

పేరుకున్నవి: (531 కి 1 8 ఎక్కువ పోస్తా గిడ్డంగుల పెండింగ్ - పేమెంటుతో సహా) కిలో తేది కొనుమండలో 226 వ

కరకి — తు. 234 వ

పేరుకలగనూని ఎక్కువెండ్ బిలో 3% నామవల్ (500 వ) తు 450-0 0

పెంగాయ నూని (37½ పొడుగు గల వస్త్రం) ఒకటి-కిలోకా తు 40 8 9

కారకల్ తు. 40-4 9

అముదం

500 పొడుగు గల వాడవ ఒకటికి "అదనపట్టా" తు. 535 0 0

పాలి ("కర్ణకుడు") కైంపదాకా తు. 102-0-3

ప్రకటన

నేత్రములు, గొంతు, నవాసమార్గం గనేరియా, హిస్టీరియా, పక్షవాత తిరుగ వ్యాధులకు చికిత్సచేయబడును ఫీజు రు 2 డాక్టరు జి రామచంద్రరావు, కొత్తగూడెం (భద్రాచలం రోడ్డు)

అమ్మకము

బ్రిపాక్ నూనెస్ ప్రింటు, డబుల్ డెమ్మి 80 పౌనులు వివరములకు: యూనియన్ కమర్షియల్ కంపెనీ, 17, తంబుచెట్టివీధి, మద్రాసు-1.

అప్పులు

సరసమైన షరతులమీద అప్పులు యేర్పాటు చేయబడును మీకు కావలసిన అక్కరలను తెలుపుతూ ఇంగ్లీషులో వ్రాయండి.

G S Monga Ltd, Post Box No. 119, BARODA

కావలెను

మా 'రెడీమేడ్ టీ'కి (పాలు, చక్కెర, టీ కలిసి వుండును) ఏజంట్లు కావలెను నెలకు రు 250/-లు అంతకు మించి జీతంగాని, కమీషన్‌గాని యివ్వబడును. వివరములకు A T Products, P B No, 1460, Delhi 6

కావలెను

క్రొత్తగా వచ్చిన మా యు యస్ ఏ. ఫౌంటెన్ కలాలకు కమీషనుమీద గాని రు 800/- పెట్టుబడి రు. 700/- వరకు జీతం మీదగాని ఏజంట్లు కావలెను కాంపిల్సుతో, ఉచితంగా పంపబడు ఏజన్సీ వరతులకు వ్రాయండి.

Lawrence Bros (A P M) 71, Nagdevi, Bombay No 3.

ప్రకటన

సోడా వాటర్ సామానులకు అనగా గాస్, సీలండర్లు, ఎసెన్సులు, కార్కులు, గ్లాసుకూజాలు, సీసాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి. నేడే ధరల జాబితాలకు వ్రాయండి.

Messrs Mukherjee & Sons, 3, Ezra Street, Calcutta 1 (Tel add Tardasu, Calcutta)

నవభారతి గురుకులం,

రాజమండ్రి స్థాపితం : 1940

తిరిగి ప్రారంభం 18-6-51

బాలబాలికల చక్కని వసతిపాఠశాల. ఆంధ్రా మెట్రిక్యులేషనుకు శిక్షణ తయారవుతుంది.

ఆంధ్రా మెట్రిక్యులేషనుకు పెట్టెండ్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేక శ

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ జూలై 17-వ తేదీ, ఆదివారము

యూ వద్భారత పోటీలో బహుమతి పొందిన నాల్గవ కథ

పందెగాడు

కథకులు: జస్టిస్ జి డి ఖోస్లా.

సమ్మర్ హే నెమ్మదిగా లేచినిల్చున్నాడు —పిక్నిక్‌లు బయలుదేరి పోతున్నట్టని స్థంచింది కాళ్లకిబాగా పనితిరిలింది ఆరోజతా హుషారుగానే వెళ్లిపోయింది గాని, బాగా అలసట పడ్డాడు 104 డిగ్రీల టెంపరేచర్‌తో ఊడలెత్తిపోతున్న చేతిని నెమ్మదిగా పైకెత్తి, మదర్ బాత్ చిత్రాన్ని నెమ్మదిగా రెండు చుట్టుతిప్పాడు మంచు లాంటి చల్లటినీరు అతని ముఖంమీదా, బుజాలమీదా జల్లుగాపడి, చెన్నపూస టెంట పోయిగా త్రిందికి దిగజారుతోంది ఉక్కిరి బిక్కిరయ్యాడు ఎదురొమ్ము, దండచేతులూ గిజగిజా రుద్దుకున్నాడు గుదులు దీరేటు కాళ్లు రెండూ ఝాడించుకున్నాడు తొడలూ పిక్కలూ బలంగా పలుపుకుని తోమేశాడు నీటి తొట్లోనుంచి బయటికి ఉరికేసి తువ్వాలతోపల దక్షెంమీద వెతుకుతున్నాడు

'ఇంకా కొంచెంసేపుండు చేతిపట్టునుండిరా జిమ్మీ' అన్నాడు 'హార్లీ ఛాంపియన్' స్రింగిల్ అతను ఎదురుగావున్నమరో మూల, నీటితొట్లో వెల్లికిలా పడుకున్నాడు కాళ్లు రెండూ పంగలినుంజ ఆకారంలో నీళ్ల తొట్టె అంచుమీదనుంచి బయటికి పారేసి సమ్మర్ హే తువ్వాల తీసుకుని తిలా, ఎదురొమ్ము తుడుచుకున్నాడు స్రింగిల్ వేడినీళ్లు రొమ్ముమీద చల్లుకుంటూ మళాదుచేసుకుంటున్నాడు

'చన్నీళ్ల స్నానంచేస్తే హాయిగా వుంటుంది—పొంటికి మంచిదట కూడా' అన్నాడ

'హాయి సంగతేమో గాని — మంచిదంటారు'—

'నిజమే గాని—కాకు చన్నీళ్లు పడవు మంగలాడు గడ్డానికి నీళ్లు రాస్తేనే గాబరా గావుంటుంది చన్నీళ్లు వాంటికి పడితే దవ్వు'

'నీమొహం' చన్నీళ్లుపడకపోవటమేమిటికి —ఎంత మంచిదో తెలుసా?—చర్మం గట్టి పడుతుంది గుండెకాయ టకాటకా గడియయ్యేటట్టుచేసి రక్తాన్ని వాళ్లవాళ్లలకూ చిమ్ముతుంది—చస్తేమల్లే పడిళం పట్టడమంటూ వుండదనుకో'

'అంటరి కరీరం నీకరీరం మాస్తరేకా దేవిఁట్రా?—"హార్లిఛాంపియన్" ఇది రెండూ నా తత్వానికి బాగా పడ్డాయిరా?—ఒరే! జిమ్మీ!— నిజంగా—ముఖ ప్రతిక్షణ చెప్పటం కాదుగాని యీవేళ దేవిఁ ఘనందుగా ఊపేశావురా?'

'ఊపేశాడా మరీ నా'— అని అందుకున్నాడు, మరో మదర్ బాత్ క్రింద స్నానం చేస్తున్న కోనీ ఫెయిర్‌ఫెడర్ ఒకటి రెండు పంచాలు కొట్టడమంటేనే అక్కడికి తలుపాణం తోకకొస్తుంది—వరసని మూడూ ఊతిశేకాడంటే, మజాకా దేవిఁట్రా?—ఒరే నేను అసలు ఒకటి తెలుతానునిను—ఈ తడవ జిమ్మీ గనుక నువ్వంట కాకపోయి పట్టయితే, మనం యింటికిపోయి తలెత్తుకు తిరగటానికి ఆస్కారం వుండేది కాదనుకో!'

కేమ్సు సమ్మర్‌హే, ఒళ్లు తుడుచుకోవడం, పూర్తికాగానే, స్నానాలగది తలుపు తెరుచుకుని ప్రక్కనున్న 'డ్రెస్సింగ్ రూమ్'లోకి వచ్చాడు ఆగది, చిన్న చిన్న అరలుగా ఎక్కడికక్కడ నిలువెత్తు నిలువెత్తున, కొయ్యి రెక్కలు అడ్డంపెట్టి గాలరీలాగా వుంది గోడలపక్కన కెంచీబల్లలు పడేసి వున్నాయ్ గుడ్డలు విప్పేవాళ్లు విప్పుతుంటే, తొడిగేవాళ్లు తొడుక్కుంటూ, అడ్డు రెక్కలమీదనుంచి ఒకళ్లతో ఒకళ్లు ఏవేవో మాట్లాడు కుంటున్నారు గది యావత్తూ గందరగోళంగావుంది నేలమీదా, కెంచీలమీదా, ఎక్కడ బడితే అక్కడ, బనియన్లూ, నిక్కర్లూ, చెడ్డీలూ ఫుట్టాములూ, చొక్కాలూ, లాగులూ, బూట్లూ, మేజోళ్లూ చెల్లాచెదరుగా పారేసివున్నాయ్ స్నానాలగది గుమ్మంలో ఒక ఆయిదారుగురు యువకులు ఒకరి వెనక ఒకరు క్యూలో నిల్చున్నారు—దిగంబర జేహాలతో స్నానాలగదిలో మూడంటే మూడే నీటి తొట్లున్నాయి పది పదిహేను నిమిషాల్లో అంతా స్నానాలు ముగించి వెయ్యాలి

అక్కడ గదికి అడ్డంగా పారేసివున్న ఒక కొయ్య కెంచిమీద కూర్చుని "అక్కుపర్తు అట్టు" కాలూరు ఒక పందెగాడు బట్టుపట్టించుకుంటున్నాడు సెప్పులెత్తి పోయివున్న తన పిక్కలను కూడా కొంచెం మళాదు చేయించుకుంటానునుకున్నాడుసమ్మర్‌హే అక్కడున్న మరో కెంచిమీదికి పోయి కాళ్లు పారజాపుకుకూర్చున్నాడు అబల్లమీద, విడిచేసిన మురికి గడ్డలు గుట్టగా పారేసివున్నాయ్ ఆకెంచీకి ప్రక్కనే గోడకు తగిలించి వున్న చిన్న బిళ్ళూరీ అద్దంముందు నిల్చుని, కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం కాలూరు ఎథెలెటిక్ క్లబ్ అధ్యక్షుడు, ఆర్థర్ సింక్లర్, నెక్‌టై పరిచేసుకుంటున్నాడు

'ఏమోయ్! జిమ్మీ! యిక్కడేవున్నావా? నీకోసం రావాలను కుంటున్నాను మన వాళ్లపందర్శీ తీసుకుని వెంటనే యింటికి వెళ్లిపోవాలి రాత్రి ఎనిమిది గంటలకి "ప్రిన్సెస్ హోటల్లో" కలుసుకుందాం—ఏం?'

సింక్లర్ టై పరిచేసుకున్నాడు; నెత్తిమీద హాట్ ఒక ఒక అరంగుళం ముందుకు వంచాడు గిరుక్కున వెనక్కు తిరిగాడు 'సరే మరి వెళ్లిస్తాను-అలవ్యం చెయ్యవుకూడా?' హుషారుగా ఏదో ఆవేశం వచ్చిన వాడులా జిమ్మీ రెండు బుజాలమీదా చేతులేసి ఆప్యాయంగా ఊపుతూ 'బ్రా! అద్భుతం! ఈవేళ అత్యద్భుతంగా విజృంభించేశావులే జిమ్! ఈవేళ నువ్వు తీసిన పరుగుచూశాక-చరిత్ర కెక్కుతుందనుకో' అనూట అని అంత పొగిడేసినందుకు తనకుతానే చిరాకు పడుతు వెనక్కు తిరిగి, చకచకా బయటికి వెళ్లిపోయాడు

'ఎనిమిది గంటలకి—పికడల్లీ—ప్రిన్సెస్ హోటల్' అంటూ

* * * *

రెండో అంతస్తులో మూలగా వున్న ఒక బల్లమట్టూ, అయిదారుగురు పందెగాళ్ళు కూర్చున్నారు—ఆర్థర్ సింక్లర్‌తో సహా పావుమైలు పరుగులో మొదటి బహుమతినీ, కందగడ్డల పరుగులో రెండో బహుమతినీ కొట్టాడు, బిల్ బాస్‌కూంబ్, హైజంప్‌లో పందెంగెలిచాడు రోనీఫెయిర్‌ఫెడర్ జార్జి పార్కిన్‌సన్ నూరుగజాల పరుగులో మొదటి బహుమానం పెపాయించాడు చెర్రీస్ప్రింగిల్ హార్డిల్స్‌లో గెల్చాడు ఇక జిమ్మీసమ్మర్‌హే, ఆవేళ అరమైలు, మైలూ, మూడు మైళ్ళు పరుగుల్లో వరసని మూడు పందాలూ ఊపేశాడు ఈ యోధాను యోధులంతా కూర్చుని, ఆవేళ పందాలలో తమ తమ గెలుపులను గురించి పలవలు చిలవలుగా ముచ్చటించు కుంటున్నారు

పార్కిన్‌సన్ ఒక అరడుగుల ఎత్తు రాతనీ మునిపి, ఎర్రటి మొదుమొగం 'ఏం గెలిస్తే యేంలాభం—లాంగ్ జంప్‌కొట్టలేక పోయాం వెనక మన బిల్ 24 అడుగులు జాకా మూకెయ్యడం నేనెరుగుదును ఈవేళ మిల్లర్ పాడిచేసింది మాత్రం ఎంతరా?—అంతా 23 అడుగుల రెండు అంగుళాల న్నా లేదు అరే! బిల్! ఎలాగైనా యీ వేళ నీకు ఉపాయు చచ్చింది లేరా?!

బిల్ బాస్‌కూంబ్ బాగాపుర్రాడు; పాలిపోయిన ముఖం రాగి వెంట్రుకలు లేశో విహీనంగా వున్న కళ్లు పార్కిన్‌సన్ అన్న మాటలు విని గిబాటు పడుతున్నాడు తన అపజయానికల కారణాన్ని బయటికి తియ్యటానికి ప్రయత్నించుతున్న వాడిలాగు, తన ముందు న్న జాగ్లాను అడుగు భాగాన్ని చదివేశాడో నెమ్మదిగా తట్టుతూ!

'అది కాదురా!—అదొక పాడు బల్ల వేళాకు—ఎత్తెరగటానికి సరిగా ఊతి అందదు బాగా ఆమాత్రం దూరం దూకాలంటే కనీసం నాలుగడుగులైనా గాలిలో! లేవాలా అక్కర్లేదా!—అదంతా రెక్క ప్రకారం జరుగుతుందిరా ఎంతెత్తు గాలిలో! లేవగలుగుతామో అంతదూరం దూకగలుగుతాం'

'అవునురా, గుండు విసిరెయ్యటం కూడా అంతే—ఎత్తు ఎగరటం చాలా అవసరం పడితేకాలు గనక కొంచెం ఊపుగా పైకిలేస్తే, 40 అడుగులేమిటి!—50 అడుగులదాకా విసిరెయ్యొచ్చు

ఇదివిని వార్లంతా పకపకా నవ్వారు

'పీ నువ్వంతవాడివి కాదుటగానీ'—అనేశాడు ఎ ఏ ఛాంపియన్‌షిప్ కొట్టేసి ఒలింపిక్ పందాలలో పాల్గొనాలని అతను రొంత తాపత్రయ పడ్డాడో వాళ్లందరికీ తెలుసు

'ఒచ్చిన చావల్లా దేవిఁటంటే—నువ్వో, జిమ్ ఒక్కడు మినహా తక్కిన వాళ్లమంతా పట్టి కంథయ్యలమ్ లేరా!—ఎందుకొచ్చిన గొడవగానీ—జిమ్‌ధయ్యా గొరవార్థం కొంచెం హుషారుచేద్దాం-ఏయ్! వెయ్‌టర్!—వెయ్-టర్! ఏయ్! విన్నే—ఇలారా—మూడు స్కాచ్, రెండుషెర్రీ, మార్టినీ ఒకటి!'

సింక్లర్ అందుకున్నాడు—జిమ్ గనక లేకపోతే ఈ వేళ మనమంతా మతాబా మొహాలేసుకు కూర్చోవలసి వచ్చేదే—జిమ్ విషయంలో నేను మొదట్నుంచీ ఆశ్చర్యంతోనే వున్నానను కోండి—అయితే పైలూ, అరపైలూ గెలిచేస్తా డనుకున్నాగాని—మూడూ వరసని కొట్టేస్తాడనుకోలేదు'

'అరే! ధయ్యా జిమ్! ఈ మహా విజయాన్ని పురస్కరించుకుని నువ్వో చిన్న గంథీరోపన్యాసం దంచాలోయ్!' అన్నాడు రోనీ—'ఫలహారానంతర ప్రసంగమనుకో!—

"విశ్వవిద్యాలయ పోటీలలో నే లెలా గెలిచాను" అనే విషయంమీద ఈ క్షణంలో నువ్వో మహోపన్యాసంచేసి, మమ్మల్నందర్నీ ఆనంద గద్గద్గోలికలలో ఊపి పారెయ్యాలి'

'అవునవును!-లే! లే!' అన్నారు అంతా తలో పేపరూ, గందరగోళంగా అరుస్తూ

వెయ్‌టర్ నెమ్మదిగా సింక్లర్‌గారి పక్కన వచ్చి, అయన చెవిలో చెల్లిగా ఏదిటో చెబుతున్నాడు "చాలా గట్టిగా" అనే మాటలు స్రింగిల్ చెవుల బడ్డాయ్ 'ఏదిట్రా అంటున్నాడ్?- గట్టిగా ఏడిశావు—అవతలికి పో!'

'అదికాదండీ-మా నేజరు .. '

'ఏడిశాడులే!

వెయిట్ కొట్టి పోతున్నాడు వెయిటర్!' అంటూ కెర్చ్‌ఫ్రీండ్ స్రింగిల్ మళ్ళా చెవక్కు పిల్చాడు- 'ఇలా అన్నానని మీ మా నే జరుతో చెప్పు!'— అనేశాడు

'అబ్బాయ్! కెర్చీ!-కొంచెం తగ్గు'- అని ముందలించాడు,—సింక్లర్, అతగ్రాడి ప్రవర్తన చూచి, చిరాకుపడి

* * *

ఫలహారానంతరం సమ్మర్ హే గంథీరోపన్యాసం ప్రారంభమైంది

'పైలు పందెం ముగిసిన అనంతరం నేను కొంచెం అలసిపోయినమాట వాస్తవమే అయితే రెండు బహుమతులు కొట్టాడనే ఉత్సాహం నాకు కొత్త బలాన్ని కలుగచేసింది ఒక విజయాన్ని సాధించటానికి మనలోవున్న బలాన్నంతా కూడదీసుకుని ప్రయత్నించటం యెలా వుంటుందో మీరు ఊహించుకో గలరనుకుంటాను ఒక విజయాన్ని సాధించామంటే దాంతో మళ్లీ ఆకాశంగా వుంటోంది మన్ను తినవెంట మరో దెబ్బ తియ్యటానికి కాపలనిన ఉత్సాహం కలిగించుకుంటుంది ఏదైనా మొదట ఒక అపజయం కలిగిందంటే దాంతో మన యావత్జీవాలూ క్రుంగిపోయి ఎందుకూ పనికిరాకుండా పోతాం మూడు మెళ్ల పందానికి దిగటం కేవలం పళ్ల బిగువుతోనే దిగామనుకోండి అపందెం గనక కొట్టగలగటమా



ASSOCIATED Agencies
Opp. Imperial Bank
Main Rd KAKINADA
సరికొత్త టూరింగ్ సినీమాలు మూవీస్ అమ్మకమునకు, అద్దెకు దొరకును

ఆరోగ్యసూత్రములు సినెనిరింపి
కమారు ప్రయోజనమిచ్చు
కుంటి మంచినవున్న
7 పౌండ్ల టిన్నులలో దొరకును



ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లములోనే వుండవలెను.

ఫోన్ 3922

మార్గో సోప్

ఇది ప్రత్యేకపద్ధతిలో వాడవలసి వేపనూనె నుండి తయారుచేయబడినది దాని మరుగు వేడి దీర్చి విషక్రిములను పోగొట్టి చర్మమును పూర్తిగా శుభ్రపరచును. మంచి సువాసన కలది అతి మృదువైన చర్మమునకుగూడ విరసాయనమైనది

A CALCHEMICO PRODUCT

మద్రాసు అపీసు: 5/148 బ్రాడ్వే మద్రాసు

39

సారీకీహార్‌లో అడుగుపెట్టిన తరవాత యోగేజరన్ భగత్తూర్ వైద్యోత్సాహాలు సగానికి వచ్చినై సారీకీహార్ మైదానం మీద ఎక్కడికక్కడ వందలాది సంఖ్యలో తండాలు విడిసివున్నయ్ ప్రతితండాలోనూ వేలాది సంఖ్యలో శిరాలున్నయ్ ఏతండా కాతండా యుద్ధ సన్నద్ధులై విడిసివున్న సైనిక కేంద్రాలుగా కనుపించుతున్నయ్ గాని మామూలు బంజారీ ముఠాలుగా లేవు అతండాలలో ప్రతి ఒక్కడూ ఒక సైనికుడుగా కనుపించుతున్నాడు ప్రతిపాటీ యుద్ధం చెయ్యటానికి పుట్టినవాడుగా నే తోస్తున్నాడు

తాను, మంగోలు తండాలు యే స్థితికి వచ్చాయో తెలియని అజ్ఞానంలో, అవసరమైతే గోటమీటి పారవెయ్యగల్గునని ధీమాతో చిటికెలు వేసుకుంటూవచ్చాడు ఏమాత్రం తొందరపడ్డా తనను, తన అయిదు వేల సైన్యాన్నీ కూడా పల్లల్నీ నలిపినట్టు నలిపి పేస్తారనే సంగతి అతనికి అర్థమైపోయింది

పరిస్థితులు సరిగా అర్థం చేసుకోకుండా సారీకీహార్‌లో అడుగుపెట్టడం, పరాపరి కత్తులబోనులోకి ప్రవేశించటంగా అతనికి తోచింది తెలివిగా ప్రాణాలు దక్కించుకుని బయటపడాలిగాని ఏమాత్రం తొందరపడ్డా కొంప మునిగిపోతుందనుకున్నాడు ఇంత సైనికబలం, ఆయుధబలం వుండికూడా, టెమూజిన్, ఇంకా, శత్రువులమీద దండయాత్రలకు దిగకుండా, అలా ఉపేక్షించి యెందుకు ఊరుకున్నాడా అని అతనికి ఆశ్చర్యంగా వుంది

తుఘుల్ ఖాన్ జాబును టెమూజిన్‌కు సమర్పించి, తోడూరు చేశాడు ఆలేఖను తన కుడిచేతి ప్రక్కన కూర్చునివున్న కరాచర్‌కు అందించుతూ, టెమూజిన్, కెరెయిట్ సేనానిని ఇలా ఆశ్వాసించాడు

'కెరెయిట్ సేనాని యేగేజరన్ భగత్తూర్‌కు మంగోలు ఖాఖాన్ టెమూజిన్ స్వాగత మిస్తున్నాడు తమవంటి పెద్దలు మా ఉర్దూకు దయచేయటం మా కందరికీ ఎంతో ఆనందంగా వుంది మాది, రాచరికపు మర్యాదలు తెలియని బంజారీజాతి గౌరవ మర్యాదలలో యేదైనా లోపం జరిగితే క్షమించండి

'ఎంతమాటన్నారూ?— మాకు కెరెయిట్ ఖాఖాన్ ఒకటే మీరొకటి కాదు మా ఖాఖానుకు తమరంటే వున్న ప్రేమా, గౌరవం మాకు తెలియనిది కాదు మా ఖాఖానుకు యేలానో, అలానే, తమకూ మేమ బిడ్డల్లాంటివాళ్లం తమ సమక్షాన మాకు గౌరవ మర్యాదల ప్రసక్తేమిటి?— అయినా యెక్కా మంగోల్ ఖాఖాన్ ఉర్దూలో గౌరవ మర్యాదలకు లోపమేమిటి "— మహామంత్రి కరాచర్ నేవియన్ మాకు అన్ని సదుపాయాలూ ఏర్పాటు చేశారు తమ సోదరులు చెమూగా అండా స్వయంగా మా యోగక్షేమాలన్నీ కనుక్కున్నారు తమ పర్యవేక్షణని సుబుటాయ్ భగత్తూర్ సైనికులకుంటే అభిలాషలన్నీ తీరేగు రైరిగిన అనుభవశాలి ఇలాంటి పెద్దలంతా పూనికని మాకు మర్యాద మన్నలు సడుపుతుంటే, అందుకు అర్హులమా కాదా అని మా సేనానులంతా తమకు తామే లజ్జపడుతున్నారు

'కెరెయిట్ సర్వసేనాని రొలాటి లోటులన్నా సర్దుకుపోయే ఉదారులని, నేను, ఈవేళగారు తమ రాజధానికి వచ్చినవెంటే గ్రహించాను' అని చిరునవ్వు నవ్వాడు టెమూజిన్ 'వాన్నగారు ఆరోగ్యంగా వుంటున్నారా?—బాగా వయో వృద్ధులయిపోయారు పాపం'

'చిత్తం— ఆరోగ్యంగానే వున్నారు ఓగిలెన్ యెక్కీకీ, మహామంత్రులకు వందనములు తెలియజేయమన్నారు తమకు శ్రీవారి ఆశీస్సులని మనవిచెయ్యమన్నారు

'తైషీ అన్నగారి కబితావ్యాసంగం నిరాటంకంగా సాగుతున్నదా? అన్నగారు గొప్ప కళాభిమాని'

'చిత్తం— మహా విదుషీమణి తైషీ ఖాటూన్ను మృత్యు ముఖంనుంచి ఉద్ధరించిన మహామహులుగా తమకు వందనములు తెల్పమన్నారు!

'అన్నట్టు—ఓషీచూంగ్ తైషీఖాటూన్ క్షేమంగా వున్నారా?'

కెరెయిట్ సేనాని చిరునవ్వు నవ్వాడు—

'చిత్తం—ప్రాణదాతలు త్వరలో తిరిగి తమ దర్శన భాగ్యం లభించగలదని ఆశిస్తున్నామని తెలియజేయమన్నారు—అని కాఖాటూన్ కూడా క్షేమంగా వున్నట్టు నిశేదించమన్నారు'

'వాన్నగారు! ప్రత్యేకం తెలుపమన్న ఆజ్ఞలేమైనా వున్నాయా?'

'ఆలేఖ చిత్తగించండి—'

'సూమా'— అని కరాచర్ పంకచూచాడు'

కరాచర్ ఇలా పదిని వినిపించాడు

'సూటూ బోడ్గాబట్ టెంగ్రీ టెమూజిన్ ఖాఖానుకు, ప్రియజనకుడు తుఘుల్ బాంగ్ ఖాన్ ఆశీస్సులు ఇక్కడ అంతఃపురములోని మన బంధువులందరూ క్షేమం అక్కడి మనవారందరి క్షేమసమాచారములూ తెలుపవలెను ఓగిలెన్ యెక్కీ యూలక్ ఖాటూన్‌కూ, మహామంత్రులు కరాచర్ నేవియన్‌కూ ప్రత్యేకాభివందనములు

మీ యుద్ధసన్నాహములు యే మేరకు వచ్చినదీ వర్తమానము లేదు వృథాకాలయాపనవల్ల శత్రువులకు వ్యవధినిచ్చిన వారమగుచున్నాము వెంటనే దండయాత్ర ప్రారంభించగలరని ఆశించుచున్నాము మొదట మనము అనుకోనకపోయినప్పటికీ, మీకు ఉత్సాహముగా సుందుటపుగానూ, కొద్దిపాటి సైనిక సహాయమును పంపుటమంచిదని తలచితిని సేనాని యేగేజరన్ భగత్తూర్ మీకు విధేయుడై మీ ఆజ్ఞలను శిరసావహించి నడుచుకోవగలరు వీలు వెంట ఉపయోగించుకొనవలెను వయసు మళ్లిన వృద్ధుడను— స్వయముగా వచ్చి నీతోపాటు యుద్ధక్షేత్రమున నిలవలేక పోయినందుకు విచారించుచున్నాను

'నీ విజయవార్తలను వినుటకు కుతూహలముతో యెదురు చూచుచున్నాను —ప్రియజనకుడు తుఘుల్ బాంగ్ ఖాన్'

ఉత్తరం పూర్తిగానిని, ఒక్కక్షణం సేపు మౌనంగా ఆలోచించి, టెమూజిన్ ఉపక్రమించాడు:

'నిజంగా పొరపాటే జరిగింది ఇక్కడి సంగతి సందర్భాలు యూహత్తూ, ఎప్పటికప్పుడు వాన్నగారికి తెలియజేస్తూ వున్నట్టయితే యింత అదుర్దా పడేవారుకారు శుభ్రవాణ్ణి కావటంచేత అంతదూరం ఆలోచించలేకపోయాను మేము సంవత్సరం నుంచీ, తెలివితక్కువగా, వృథాగా కాలక్షేపం చేస్తున్నామని వాన్నగారు అభిప్రాయపడ్డారట్లే వుంది ఓఖాన్‌నది దాటించి సైన్యాలను తార్ తార్ ప్రాంతంలోకి పంపాలంటే, వేసవి వస్తేగానీ వీల్లేదు తార్ తార్ యెడారి యాభయ్యా మైళ్ల వంద సంవత్సరం పొడుగునా మంచుతో గడ్డకట్టుకుపోయి వుంటుంది ఆ బురుతువుల్లో జిల్లి అక్కడి జాతులతో పోరాడటం చాలా ప్రమాదకరం మా యుద్ధ సన్నాహాలన్నీ పూర్తిఅయినా వేసవికోసం కనిపెట్టుకుని చేతులు ముడుచుకు కూర్చోవలసి వచ్చింది నేడో రేపో యిక్కడినుంచి మా తండాలన్నిటినీ బర్గూ మైదానానికి తరలించాలనే ప్రయత్నంలో వున్నాం మీరు తొందరపడి సైన్యాలను తీసుకువచ్చారనుకోండి!— అయినామాత్రం యిప్పుడు వచ్చిన వప్పటేమిటి? మనమంతా కలిసి కొంతకాలం పర్దాగా గడపవచ్చు మీరు వైశాల్ ప్రాంతం యెప్పుడూ చూశ్లేదనుకుంటాను —మంచి అందమైన ప్రదేశం—మంచిపీలు మృగాలు పుష్కలంగా దొరుకుతై పీలు పర్వాలతో మన సేనానులంతా టోపీలు పెట్టించుకోవచ్చు'నని నవ్వాడు

టోపీలు పెట్టించుకోవట మేమిటి?— ఖాఖాన్ తన్ను పరియాచకమాడు తున్నాడేమోనని కెరెయిట్ సేనానికి అనుమానమేసి, ముఖం కందగడ్డయింది—'చిత్తం', అన్నాడు

'ఒకటి రెండు రోజుల్లో మా తండాలన్నీ కూడా ఇక్కడినుంచి బయలుదేరబోతున్నయ్ మీ సైన్యాన్ని యిప్పుడే పరాపరి బర్గూకు మైదానానికి పంపించివేదాం ఏకంగా అక్కడికే శిరాలు దింపించితే తీరిపోతుంది మళ్లీ యిక్కడికి మకాం లేకుండా'

యేగేజరన్ తెల్లబోయాడు తాపెవ్వరూ రాకుండా—తన సైన్యాన్ని ముందుగా బర్గూకు పంపించటానికి టెమూజిన్ యెందుకు ప్రయత్నించుతున్నాడో అతనికి అర్థం కాలేదు

'ఖాఖాన్‌జీ!'

'కెరెయిట్ సేనాని యేదో పంచేహించుతున్నట్టున్నారు?'—

'పంచేహం మేమీ లేదు లెండి — అంతా కలిసే బయలు దేరితే బాగుంటుందేమోనని'

'అచ్చే! ఎందుకండీ—నేడో రేపో మా శిరాలనే యిక్కడినుంచి తరలించబోతుంటే, మళ్ళీ యింతలో మీరిక్కడ శిరాలు దింపటం దేనికి? వృథా ప్రయాస మీకు తెలియదు సైన్యాన్ని పంపించివెయ్యడమే మంచిదిలెండి అక్కడ మీ శిరాలు ఇబ్బందిలేదు బర్గూలోకూడా మన తండాలు కొన్ని వున్నయ్ మీ సైన్యానికి కాపలనిచ్చే యేర్పాట్లన్నీ చూస్తారు ఈ మధ్యాన్నమే బయలు దేరితే చీకటిపడేలోగా సైన్యాన్ని ఓఖాన్ నదిని దాటించవచ్చు'

కెరెయిట్ సేనానికి యే సమాధానం చెప్పటానికీ అయోమయమైపోయింది —'సరే— తమ చిత్తం' అన్నాడు

'సుబుటాయ్ భగత్తూర్! కెరెయిట్ సేనలు ఓఖాన్ నది దాటటానికి కాపలనిచ్చే యేర్పాటు చేయించండి. వెంటనే సేనలు బయలుదేర దీయించండి!—కెరెయిట్ సేనాని మాత్రం ఈరాత్రికి యిక్కడ వుండి శాంతులూపాగా కబుర్లాడి ఉదయం బయలు దేరతారు, అంటూ దివానీమీద నుంచి క్రిందికి దిగాడు కెరెయిట్ సేనానికి చిరకాలబాల్య మిత్రుడు లాగు అతి ఆప్యాయంగా చెయ్యి బట్టుకుని—'మీకుసుర్రుప్పస్వారీఅంటేమంచి పద్ధతి అనుకుంటాను మా ఎడారిసుర్రాలు మంచి హుషారుగా పరుగెత్తుతై మీతో కలిసిస్వారీ చెయ్యాలని వాకు పర్దావుంది— మీకు బడలికగా లేకపోతే మంచిసుర్రాలను సిద్ధం చేయించాను'

'చిత్తం'—అన్నాడు జరన్ టెమూజిన్ మాటలూ, అతని కలుపుగోరుతనం, ఆప్యాయతా చూస్తే కెరెయిట్ సేనానికి చాలా ముచ్చటేసింది, టెమూజిన్‌కల్లా కపటం లేని బోళామనిషనీ, అతన్ని గురించి తుఘుల్ ఖాన్ తనకు నూరిపోసినవన్నీ పట్టి అబద్ధాలని అతనికి తోచింది అల్లాంటి అప్తునివిపట్ల తుఘుల్ ఖాన్ పన్నుతున్న కుట్రలన్నీ స్ఫురణకువచ్చి తుఘుల్ ఖాన్ మీద మనపటికంటే మరింత అసహ్యం కలగటం మొదలు పెట్టింది

